# నేడు యాదాద్రికి రానున్న మంత్రులు

**- యాదాద్రి పనుల పురోగతి సమీక్ష**

మిర్యాలగూడ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ విద్యుత్‌పవర్ ప్లాంట్‌కు నేడు డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, ఇరిగేషన్ అర్అండ్‌బీ శాఖ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు రానున్నట్లు అధికారులు తెలిపారు.


2లో...






నల్లగొండ

# వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 11, సెప్టెంబర్ 2024

16 పేజీలు


## లక్ష్యానికి మించి

**సాగు సఫలం... దిగుబడే తరువాయి**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అధిక వర్షాపాతం నమోదు**

# వరి సాగు

2లో



ప్రభాతవార్త, సూర్యాపేట: వానాకాలం సీజన్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడంతో అదునులో వరి సాగు చేయడంలో రైతులు సఫలీకృతమయ్యారు. సెప్టెంబర్ మాసంలో కురిసిన భారీ వర్షాలకు చెరువులు జలకలను సంతరించుకున్నాయి. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండడంతో నీరు విడుదల చేశారు. ఎడమ కాలువకు నీటి విడుదలతో రైతులు అదునులో వరి నాట్లు వేసి దిగుబడి సాధనపై దృష్టి సారించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అధిక వర్షాపాతం నమోదు కావడంతో ఇక రోజుల పాటు వర్షాకాలం ఉండడంతో మరిన్ని వర్షాలు కురిసి వర్షాపాతం మరింతగా నమోదు అయ్యే అవకాశాలున్నాయని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.



## ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి

# నిత్య కల్యాణం



2లో...

మఠంపల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు కల్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు.

## రహదారులనే అడ్డాలుగా ఎంచుకుంటున్న

# వ్యాపారస్తులు



భువనగిరి ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లాలో మద్యం ఏరులై పారుతోంది. అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా గల్లీకో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తూ అందినకాడికి దండుకుంటోంది. నివాస గృహాలు, చిన్న చిన్న కిరాణా షాపుల్లోనూ కావలసినంత మద్యం దొరుకుతోంది. వైన్, బార్ షాపుల్లో సమయం ప్రకారం మద్యం లభ్యమవుతుండగా బెల్టు షాపుల్లో 24 గంటలు అందుబాటులో ఉంటోంది. జిల్లాలో మద్యం ఏరులై పారుతోంది. అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా గల్లీకో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తూ అందినకాడికి దండుకుంటోంది. అనుమతులు లేవు... అడిగేవారు అంతకంటే లేకపోవడంతో దాబాలు, హోటళ్లలో మద్యం సిట్టింగ్‌లు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. కాసులకు సంబంధిత అధికారులు కళ్లు మూసుకుంటుండడంతో జిల్లాలో జాతీయ రహదారి పొడవునా, గ్రామీణ ప్రాంతాలలో అక్రమ మద్యం సిట్టింగులతో మద్యం ఏరులై పారుతుంది.

**యథేచ్ఛగా కొనసాగుతున్న అనధికారిక సిట్టింగ్ కేంద్రాలు**

**జిల్లా కేంద్రంలోనే జోరుగా కల్తీ మద్య విక్రయాలు**

**పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్టుషాపులు**



15లో...

# లక్ష్యానికి మించి వరి సాగు

మొదటి పేజీ తరువాయి...

ఒకవైపు సాగర్ ప్రాజెక్టు నుండి ఎడమ కాలువకు నీరు విడుదల చేయడము చెరువులన్నీ జల కళను సంతరించుకోవడంతో రెండు పంటలు సాగు చేసి ఆశించిన దిగుబడి పొందవచ్చని రైతులు భావిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వానాకాలం సీజన్లో సాగుచేసిన వరి వివరాలను వ్యవసాయ శాఖ ప్రకటించింది. వర్షాపాతం సైతం ఎంత నమోదయిందో వ్యవసాయ శాఖ అధికారులు తెలియజేశారు. లక్ష్యానికి మించి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వరి సాగు చేయగా ఈ ఏడాది అధిక వర్షపాతం నమోదు కావడం సంతోషించ దగ్గ విషయం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వానాకాలంలో 10.58 లక్షల ఎకరాల్లో వరి సాగు చేసినట్లు అధికారులు ప్రకటించారు. సూర్యాపేట జిల్లాలో 3,34,981 ఎకరాల్లో, నల్లగొండ జిల్లాలో 4,47,751 ఎకరాల్లో, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,76,104 ఎకరాల్లో వరి సాగు చేసినట్లు అధికారులు తెలిపారు. గత ఏడాది సాగుతో పోలిస్తే ఈ ఏడాది సాగు లక్ష్యము పెరిగింది. వరితో పాటు పత్తి, కంది, పెసర తదితర పంటలను కూడా సాగు చేశారు. వాటి సాగు లక్ష్యం కూడా పెరిగింది. సాగర్ ప్రాజెక్టు నిండడంతో ఆగస్టు 2న ఎడమ కాలువకు నీరు విడుదల చేశారు. దీంతో యుద్ధ ప్రాతిపదికపై రైతులు నాట్లు వేసే ప్రక్రియను పూర్తి గావించారు. ఎడమ కాలువకు నీరు విడుదల చేసిన అనంతరం సెప్టెంబర్ 1న నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం సమీపాన ఎడమ కాలువకు రెండు చోట్ల గండ్లు పడ్డాయి. దీంతో వారం రోజుల నుండి నీటి విడుదల నిలిపివేశారు. గండ్లు పూడ్చే పనులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వము 210.50 లక్షల రూపాయలు మరమ్మతుల నిమిత్తము మంజూరు చేసింది. నాలుగైదు రోజుల్లో మరమ్మతులు పూర్తిగా వించి నీరు విడుదల చేసే కార్యక్రమం జరుగుతుంది. అధికారులు యుద్ధ ప్రాతిపదికపై పనులు పూర్తిగా వించే పనిలో ఉన్నారు. ప్రస్తుతము మిర్యాలగూడ మండలం తడకమళ్ళ వరకు నీటిని విడుదల చేస్తున్నడంతో రైతులు వ్యవసాయ పనులు పూర్తి చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడంతో చెరఉవులు జలకళను సంతరించుకున్నాయి. చెరువుల కింద సాగుచేసిన పొలాలకు ఇబ్బంది లేకుండా పోయింది. రెండు పంటలు సాగు చేసుకోవచ్చని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 50 శాతం పైచిలుకు చెరువులు నిండాయి. పలుచోట్ల అలుగులు కూడా పోశాయి. దీంతో ఈ ఏడాది తాగు, సాగునీటి సమస్య లేకుండా పోతుంది. వేసవిలో సైతం తాగునీటి సమస్య ఉండదని ప్రజలు భావిస్తున్నారు. మూడు జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదయింది. రైతులకు అధిక వర్షపాతం నమోదయింది. రైతులకు అధిక వర్షపాతం నమోదు వ్యవసాయానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. నల్లగొండ జిల్లాలో 520 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా సూర్యాపేట జిల్లాలో 694 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. యాదాద్రి భువనగిరి జిల్లా 525 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. భూగర్భ నీటిమట్టం కూడా పెరిగింది. దీంతో సాగునీటి సౌకర్యం లేని రైతులు బోర్లు, బావులు తోవ్వుకోటానికి అవకాశం కలుగుతుంది. పత్తి సాగు మాత్రం ఈ వానాకాలం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తక్కువగానే సాగు చేశారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది తక్కువ ఎకరాల్లో పత్తి సాగు చేసినట్లు అధికారులు అంచనాలు తెలియజేస్తున్నాయి. వర్షాల కారణంగా అధిక వర్షపాతం నమోదు కావడం ఈ ఏడాది రైతుల ఆశలు చిగురించాయి. ఆశించిన పంట దిగుబడి వస్తుందని భావిస్తున్నారు. వరి నాట్లు వేసే ప్రక్రియ పూర్తయింది. కలుపుదశకు వరి పొలాలు వస్తున్నాయి. వర్షాలకు అధిక యూరియా ఉపయోగించవద్దని అధికారులు సూచిస్తున్నారు. తెగుళ్లు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేస్తున్నారు. వర్షాలతో వాతావరణంలో వచ్చిన మార్పులకు వరి పైర్లు దెబ్బతినకుండా ఉండేందుకు వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారు.

# రైతులకు అన్ని విధాల అండగా ఉంటాం





**అకాల వర్షాలకు పంట నష్ట పోవడం బాధాకరం**
**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి**

**మోతె,10సెప్టెంబర్,ప్రభాతవార్త** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకుంటామని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని నామవరం,సిరికొండ కూడలి, రంగాపురం తండా తదితర గ్రామాలలో పర్యటించారు. అనంతరం రెవెన్యూ శాఖ,వ్యవసాయ శాఖ,పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో చర్చించి వరదలతో దెబ్బతిన్న రోడ్లను,ఇండ్లను,పంట పొలాల నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాలోల కురుస్తున్న భారీ వర్షాలకు సుమారుగా 2700 ఎకరాల మేర పంట నష్టం,15 ఇండ్లు,9 గ్రామాలకు వెళ్లే ఆర్అండ్బి రోడ్ల నష్టం జరిగిందని, నష్టం వాటిల్లిన ప్రతి రైతుకు ప్రభుత్వం ఎకరానికి 10వేల చొప్పున నష్టపరిహారం అందిస్తుందన్నారు. గ్రామాలలో చెరువులు కుంటలు తెగి ఆయా గ్రామాలలో రోడ్లు దెబ్బతినడంతో ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా వెంటనే నిధులు మంజూరు చేసి మరమ్మత్తులకు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పంట నష్ట వివరాలను త్వరితగతిన సేకరించి వివరాలను ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని తెలిపారు. మండల స్పెషల్ అధికారి సీతారాం నాయక్, తహసీల్దార్ సంఘమిత్ర,ఎంపిడివో ఆంజనేయులు,పిఆర్ఏఈ రంగారావు, ఎవో అరుణ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి,మాజీ జెడ్పీటీసి పి.పుల్లారావు, మాజీ ఎంపిపి ముప్పాని ఆశా శ్రీకాంత్‌రెడ్డి,రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్,మండల మహిళా నాయకురాలు నంద్యాల అరుణ, నాయకులు సామ చిన్న వెంకట్‌రెడ్డి,పులి ఈదయ్యగౌడ్, మామిడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ యల్లయ్య, తుమ్మేటి అశోక్‌రెడ్డి,గుండ్ల లక్ష్మారెడ్డి, కొర్ర తిరుపతి, అరవపల్లి గణేష్,వెలుగు వీరన్న,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సదరం సమస్యలు పరిష్కరించాలని డిఆర్‌డిఓకు వినతి

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా సదరం క్యాంపులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిస్కరించాలని కోరుతూ మంగలవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డికి దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ధరణీకోట నర్సింహా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సదరం నిరంతరం ప్రక్రియలో భాగంగా స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి సమాచారం(మెసేజ్) రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన అన్నారు. అలాగే కాల వ్యవధి పూర్తయిన బాధితులకు సదరం సర్టిఫికెట్ కొరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నుండి సమాచారాన్ని ఇచ్చి, సర్టిఫికెట్ అందించాలని అన్నారు. బోయిన్ పల్లి ఆసుపత్రి నుంచి పొందిన సర్టిఫికెట్‌లను జిల్లా ఆసుపత్రిలో డాక్టర్లు నిరాకరించడంతో, మానసిక దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, డాక్టర్లు వైఖరిని మార్చుకోవాలని ఆయన అన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల ద్వారా పొందిన సర్టిఫికెట్లను అనుమింతచరాదని, కోఠి, బోయిన్ పల్లి ఆసుపత్రుల ద్వారా పొందిన సర్టిఫికెట్‌లను మాత్రమే అనుమతించాలని కోరారు. సదరం క్యాంపు జరిగే జిల్లా ఆసుపత్రి వద్ద దివ్యాంగుల సౌకర్యార్థం వీల్ చైర్, బెంచీలు ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న గ్రీవెన్స్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్కే షబ్బీర్ అలీ, జిల్లా నాయకులు జాగిల్లాపురం అయిలయ్య, మచ్చ ఉపేందర్, అనంతుల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమ ంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభా చార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు యాదాద్రికి మంత్రుల పర్యటన

మొదటి పేజీ తరువాయి...

యాదాద్రి థర్మల్‌పవర్‌ప్లాంట్ యూనిట్-2తో పాటు ఇతర పనుల పురోగతిపై డిప్యూటీ సిఎం సహా మంత్రులు సుమారు రెండుగంటలకు పాటు సమీక్ష చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## యువత వ్యసనాలకు లోనుకావద్దు

**- యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి**
**- డ్రగ్స్ వినియోగించిన, రవాణా చేసిన శిక్షలు తప్పవు**

**ప్రభాతవార్త, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా పోలీసుల అధ్వర్యంలో ఈరోజు సూర్యాపేట పట్టణం, ఎస్‌వి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నందు డ్రగ్స్ నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. డ్రగ్స్ నిర్మూలనలో యువత ప్రాధాన్యతను గురించి వివరించారు. ఎస్పి మాట్లాడుతూ యువత, విద్యార్థులు దేశ సంపద, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నది కావున విద్యార్థుల్లో, యువతలో మార్పు రావాలి, డ్రగ్స్ నిర్మూలన కోసం బాధ్యతగా ఉండాలి అని కోరారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలలో యాంటీ డ్రస్ టీమ్స్ డ్రగ్స్ నిర్మూలనకు పని చేయాలి, అధికారులకు సమాచారం అందించాలి అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు పని చేయాలి, అధికారులకు సమాచారం అందించాలి అన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తుగ్గుతుంది, మంచి భవిష్యత్తును కోల్పోతారు అన్నారు. సమాజంలో చేడ్డపేరు వస్తుంది అన్నారు. సమాజంలో చెడ్డపేరు వస్తుంది అన్నారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాల వల్ల అన్ని కోల్పోతారు అన్నారు. ఇది మన దేశ యువ శక్తిని నిర్వీర్యం చేస్తుంది అన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, సరఫరా చేయడం తీవ్రమైన నేరం అన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన విద్యార్థులు, యువత గురించి సమాచారం ఇవ్వండి వీరికి కౌన్సిలింగ్ ఇస్తాము, వీరిలో మార్పునకు కృషి చేస్తాము అన్నారు. మన సమాజంలో డ్రగ్స్ లేకుండా నిర్మూలించడం మన అందరి బాధ్యత అన్నారు. డ్రగ్స్ తీసుకుంటే చదువులో, పరీక్షల్లో చురుకుగా ఉంటారు అని మభ్య పెడతారు ఇలాంటివి అస్సలు నమ్మవద్దు, మత్తులోకి దింపి జీవితం నాశనం చేస్తారు అని గ్రహించాలి అన్నారు. విద్యార్థులు వీటికి దూరంగా ఉంటారు అని నమ్మకం ఉన్నది, డ్రగ్స్ వల్ల సమాజంలో జరిగే అనర్ధాలు, నేరాలు, దాడులు లాంటివి నిర్మూలించడంలో విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాలి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి అని అన్నారు. డ్రగ్స్‌కు అలవాటు చేసి నేరాలు చేయడానికి ప్రోత్సహిస్తారు కావున అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సైబర్ నేరాలు అనేవి ఇప్పుడు సమాజంలో మరో పెద్ద సమస్య అని అన్నారు. సైబర్ నేరగాళ్లు ఉచితాలు ఆశలు చూపి ఆర్థికంగా నష్టపరుస్తారు, ఓటిపిలు, పిన్ నంబర్స్ చెపితే బ్యాంక్ అకౌంట్ నుండి డబ్బులు ఎపోతాయి అన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్‌లో సంప్రదిస్తే వ్యక్తిగత వివరాలు చెప్పవద్దు అని ఎస్పి కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పోలీసు కళాబృందం వారు డ్రగ్స్ నిర్మూలన, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి రవి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్‌వి కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఉత్తమ ఉపాధ్యాయులు రమేష్, ఎస్ఐలు, కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.



# 24గంటల్లో నిందితురాలి అరెస్టు

-చాకచక్యంగా పట్టుకున్న వన్‌టౌన్ పోలీసులు

-రూ.6లక్షల విలువ గల 9.4తులాల బంగారం ఆభరణాలు స్వాధీనం



**నల్లగొండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** దొంగతనం జరిగిన 24గంటల లోపే, ఆ నిందితులని పట్టుకొని వారి వద్ద నుండి రూ.6లక్షల విలువ గల 9.4 విలువ గల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్న ఘటన మంగళవారం నల్లగొండ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్లితే ఈనెల 8న నల్లగొండ పట్టణంలోని శాంతి నగర్ కాలనీ, బాలాజీ ఫంక్షన్‌హాల్ వద్ద నివాసం ఉంటున్న మలాన్ బి సజ్జా కుటుంబ సమేతంగా ఆమె చెల్లి ఫంక్షన్‌కి వెళ్లి తిరిగి ఇంటికి అదే రోజు రాత్రి తన ఇంటికి చేరుకుంది. ఆమె వచ్చే సరికి ఇంటి బీరువాలో పెట్టిన 9.4తులాల బంగారు ఆభరణాలు గుర్తు తెలియని దొంగలు దొంగిలించారు. వెంటనే బాధితురాలు సోమవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు నల్లగొండ వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి నమోదు చేసి ఎస్ఐలు సందీప్‌రెడ్డి, శంకర్‌లను రెండు బృందాలుగా క్రైమ్ పార్టీ సిబ్బందితో యుక్తంగా సమీప సీసీటీవీ కెమెరాలను పరిశీలించి ప్రియదర్శిని కాలనీలో ఉంటున్న నిందితురాలైన కొత్తపల్లి ధనలక్ష్మి గుర్తించి మంగళవారం ఆమెను పట్టుబడి చేసి ఆమె వద్ద నుండి దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకుని నిందితురాలిని రిమాండ్‌కు తరలించారు. సొత్తును రికవరీ చేసిన నల్లగొండ టౌన్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డిని, ఎస్ఐలు సందీప్‌రెడ్డి, శంకర్, క్రైం సిబ్బంది షకీల్, శ్రీకాంత్‌లను నల్లగొండ ఎస్పీ శరత్‌చంద్ర పవార్ వారిని అభినందించారు.

## ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం నిర్వహించుకోవాలి

: ఏసిపి మధుసూదన్‌రెడ్డి

*చౌటుప్పల్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*



ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నిమజ్జన వేడుకలను నిర్వహించుకోవాలని చౌటుప్పల్ ఏసిపి పి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. గణేష్‌నిమజ్జనం కోసం మండలంలోని మల్కాపురం, తూఫ్రాన్‌పేట, పెద్దకొండూరు గ్రామాల్లోని చెరువుల వద్ద ఏర్పాట్లను ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్‌తో కలిసి ఆయన పర్యటించి పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ఐ యాదగిరి తదితరులున్నారు.

## దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని జాతీయ మేధో దివ్యాంగ వ్యక్తుల సాధికారిక సంస్థ రాష్ట్ర చీఫ్ కో-ఆర్డినేటర్ జి.శ్రీనివాసులు అన్నారు. సంస్థ ద్వారా నారాయణపురం, పుట్టపాక గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన దివ్యాంగుల గుర్తింపు శిబిరంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దివ్యాంగులను గుర్తించడం తద్వారా వారికి కావాల్సినటువంటి అవకాశాలు భారత ప్రభుత్వం ద్వారా వారికి రూపొందించడం కోసం ఈ స్క్రీనింగ్ అండ్ ఐడెంటిఫికేషన్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపులో జాతీయ మేధో దివ్యాంగ సాధికార సంస్థ నిపుణుల బృందాలుగా ఏర్పడి వికలాంగులను గుర్తించి వాళ్లకు కావాల్సిన ఎడ్యుకేషన్ మెటీరియల్స్, యూడిఐడి కార్డు, హెల్త్ ఇన్సూరెన్స్ గుర్తింపు, ఆలింకో సంస్థలు ఇచ్చేటువంటి కృత్రిమ పరికరాలు పొందడానికి అర్హతలు వివరించారు. అక్టోబర్ నుంచి భారత ప్రభుత్వం యొక్క నియమ నిబంధనల సంస్కారం ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వివరించారు.

## దండుమల్కాపురంలో 9 మంది పేకాట రాయుళ్ల అరెస్టు

*చౌటుప్పల్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*





చౌటుప్పల్ మండలం దండుమల్కా పురం గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం రాత్రి దాడులు నిర్వ హించగా 9 మంది పేకాట ఆడుతూ పట్టిబడినట్లు ఎస్‌హెచ్ఓ మన్మధ కుమార్ తెలిపారు. ఎస్.పర్వతాలు, భాస్కర్, కె.ప్రవీణ్‌కుమార్, జి.సాయి నాథ్, వి.రమణ; ఎ.శ్రీధర్, ఎం.మహేష్, డి.విట్ల్, ఎన్.శివలు ఆంథోల్ మైసమ్మ దేవాలయ లక్ష్మీ ఫంక్షన్ హాల్ వద్ద రాత్రి ఆడుతుండగా పట్టుబడినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.26410 నగదు, ఏడు సెల్‌ఫోన్లు, రెండు సెట్ల ప్లే కార్డులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య

*చౌటుప్పల్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*



ఆర్థిక ఇబ్బందులను తాళలేక ఓ వ్యక్తి క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం రాత్రి కొయ్యలగూడెం గ్రామం లోని కుతుబ్షాహి మసీదు సమీపంలో చోటు చేసుకుంది. ఏలూరు జిల్లాకు చెందిన పోసకాడులు పోసుకుమార్(33) హైద్రాబాద్‌లో నివాసం ఉంటూ స్విగ్గీ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఆర్థిక సిబ్బందుల మూలంగా తీవ్ర మనస్తాపం చెందిన ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్ ఆదేశాల మేరకు ఎస్ఐ యాదవరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## టి.పిసిసి అధ్యక్షున్ని కలిసిన బీబీనగర్ కాంగ్రెస్ నాయకులు

**బీబీనగర్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షునిగా నియమితులైన ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను మంగళవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు పోట్శోళ్ల శ్యామ్‌గౌడ్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణగౌడ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి బోకేను అందించి ఘనంగా సత్కరించారు.

# నేరాలు-దారుణాలు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత

*వేములపల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*



వేములపల్లి మండలం రావుల పెంట వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం రావులపెంట మూసీ వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా రావులపెంట గ్రామానికి చెందిన ఇంద్రవల్లి సుదర్శన్, పిట్టల ప్రవీణ్‌లు ట్రాక్టర్లతో మిర్యాలగూడ పట్టణానికి ఇసుకను తరలిస్తుండడంతో పట్టుకున్నట్లు తెలిపారు.ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లతో పాటు డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## గుండ్రాళ్లను తరలిస్తున్న డిసిఎం పట్టివేత

-వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవి



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా కృష్ణానది నుండి గుండ్రాళ్లను అక్రమంగా తరలిస్తున్న డిసిఎం వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లువాడపల్లి ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు. కృష్ణానదిలో దొరికే గుండ్రాళ్లకు దేశీయ అంతర్జాతీయ మార్కెట్లో భారీగా డిమాండ్ ఏర్పడడంతో కొందరు యధేచ్ఛగామైనింగ్ అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా నదిలో నుండి రాళ్లు సేకరించి దర్జాగా అక్రమ దందా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారంఇర్కిగూడెం గ్రామానికి చెందిన గద్ద దేవరాజు, అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన వీరబోయిన మధులు డిసిఎంలో గుండ్రాళ్లను లోడ్ చేసుకొనిఇతర ప్రాంతాలకు తరలించేందుకు వెళుతుండగా సమాచారం అందుకున్న ఎస్ఐ తన సిబ్బందితో దాడి చేసి వాహనాన్ని సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*

గుర్తు తెలియని వాహనం ఢీకొని పల్ల సైదమ్మ(55) అనే మహిళ సోమవారం రాత్రి మృతి చెందింది. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..మిర్యాలగూడ మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన సైదమ్మ నార్కట్‌పల్లి-అద్దంకి రోడ్డు వెంట నడుచుకుంటూ వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టగా తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కుమారుడు విజయ్ ఫిర్యాదుమేరకు కేసు మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్‌కుమార్ పేర్కొన్నారు.

## హాలియాలో పట్టపగలు నగదు చోరీ

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10:** హాలియా మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం పట్టపగలు నగదు చోరీ అయిన సంఘటన మాజీ ఎంపీటీసీ చెరుపల్లి ముత్యాలు ఇంట్లో చోటు చేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం హాలియా మున్సిపాలిటీలోని సాయిప్రతాప్‌నగర్‌లో నివాసం ఉంటున్న చెరుపల్లి ముత్యాలు మధ్యాహ్నం సమయంలో తాళం వేసుకొని బయటకు వెళ్లగా ఇంట్లో ఎవరూ లేరని విషయాన్ని గుర్తించిన దొంగలు తాళం పగలకొట్టి 1,70,000 రూపాయల నగదును దొంగతనం చేసినట్లు తెలిపారు. దీంతో పోలీసులు క్లూస్ టీంని రప్పించి వేలిముద్రలను పరిశీలించారు. బాధితుడు ముత్యాలు ఫిర్యాదు మేరకు హాలియా ఎస్.ఐ. సతీష్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



## వరద బాధితులకు వస్త్రాల పంపిణీ

కోదాడ (ప్రభాతవార్త):



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోదాడ పట్టణంతో పాటు మండల పరిధిలోని తొగర్రాయి కూచిపూడి అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియాల గ్రామాలు ముంపుకు గురి కావడంతో పలు కుటుంబాలు వారు నిరాశ్రయులయి సర్వం కోల్పోయి ఉన్న నేపథ్యంలో కోదాడ పట్టణ కాంగ్రెస్ కోశాధికారి గరినే శ్రీధర్ మంగళవారం రూ.15వేలు విలువచేసే చీరలను క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు వరద బాధితుల సహాయ నిధి ఇన్చార్జి మల్లేశ్వరిలకు అందజేశారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పిలుపుమేరకు వరద బాధితులకు తన వంతు సహకారాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవోపా పట్టణ అధ్యక్షుడు యిమ్మడి రమేష్, వైశ్య సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి పందిరి సత్యనారాయణ, గుడుగుంట శ్రీనివాసరావు, వెంపటి ప్రసాద్, గుడుగుంట్ల సాయి బెలిదే భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టిమేటెడ్ కమిటీ చైర్మన్, ఉత్తమ్ పద్మావతికి అభినందనలు

కోదాడ (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ఎస్టిమేటెడ్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన కోదాడ శాసనసభ్యులు నలమాద ఉత్తమ్ పద్మావతికి కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ల కృష్ణారావు మంగళవారం పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనునిత్యం కోదాడ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కృషి చేస్తు కోట్ల రూపాయలు నిధులతో కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ నీతి నిజాయితీగా, మచ్చలేని నాయకురాలుగా నియోజకవర్గ ప్రజలను కాపాడుతున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేమూరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంట పొలాలను సర్వే

మునగాల (ప్రభాతవార్త):



మండల పరిధిలోని ఎస్ఎం పేట పరిధిలో గల నీట మునిగిన పంట పొలాలను ఏఈఓ నాగు సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు వరద కారణంగా నీట మునిగిన పొలాలకు సర్వే చేయడంతో పాటు ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు చెప్పారు. రేపాల రెవెన్యూ పరిధిలోని అన్ని గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంబంధిత రైతులు తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ నాయకుల హర్షం

నడిగూడెం,సెప్టెంబర్10, (ప్రభాతవార్త :

కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి అంచనాల కమిటీ చైర్మన్‌గా నియమించడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం ప్రకటించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పందిరి వెంకటిరెడ్డి, రేపాల పురుషోత్తం, మొక్కభిక్షపతి, గుండు శ్రీనివాస్, సుధీర్, తదితరులు హర్షం ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధికి పద్మావతిరెడ్డి ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. పెద్దమొత్తంలో నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడుతుందని అన్నారు. పార్టీ అధిష్ఠానం పద్మావతిరెడ్డికి అంచనాల కమిటీ చైర్మన్‌గా నియమించి సమంజసమైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు.

## గుండెపోటుతో సీనియర్ పాత్రికేయుడు గాయం శ్రీనివాస్ రెడ్డి మృతి

మునగాల (ప్రభాతవార్త):



మునగాల మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు గాయం శ్రీనివాస్‌రెడ్డి(49) సోమవారం రాత్రి తన నివాసంలో హఠాత్తుగా గుండెపోటు గురై మృతి చెందడం జరిగింది. వివరాల్లోకెళ్తే మృతుడు మునగాల మండల సీనియర్ పాత్రికేయుడిగా ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ తన వార్తలతో ప్రజలకు ప్రభుత్వానికి ప్రభుత్వ అధికార యంత్రాంగానికి మధ్య వారధిగా ఉంటూ అనేక ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేయడం జరిగింది. అలాంటి వ్యక్తి అర్ధరాత్రి గుండెపోటుతో హఠాత్తుగా మృతి చెందడం పట్ల ఎంజెఎల్ ప్రెస్ క్లబ్ సభ్యులు తమ ప్రగాఢ సానుభూతిని సంతాపని తెలియజేశారు. గాయం శ్రీనివాస్ రెడ్డి వృత్తిరీత్యా ప్రైవేటు కాలేజీ లెక్చరర్‌గా పాఠశాల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూనే పాత్రికేయుడుగా మండల వ్యాప్తంగా అనేకమంది సుపరిచితుడు కావడంతో మండల వ్యాప్తంగా వేలాదిమంది ప్రజలు తన అంతిమయాత్రలో పాల్గొని వారికి నివాళులర్పించడం జరిగింది. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ అంతిమయాత్రలో మునగాల ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు అలుగుబెల్లి వెంకటరెడ్డి, తాటికొండ శ్రీనివాస్, ఎస్.నరసింహారావు, కందాని కృష్ణమూర్తి, వల్లోజు శివ, అనంతుల కృష్ణ, పసుపులేటి వెంకటేశ్వర్లు, సిహెచ్.సీతారాం, కందిబండ హరీష్, బంధుమిత్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గండ్ల మరమ్మత్తులు వెంటనే పూర్తి గావించాలి

నడిగూడెం,సెప్టెంబర్10, (ప్రభాతవార్త :

మండలంలోని కాగిత రామచంద్రాపురం గ్రామం వద్ద సాగర్ ఎడమ కాలువకు రెండు చోట్ల గండ్లు పడి నీటి సరఫరా నిలిచిపోయినందున యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి గావించాలని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ కోరారు. రైతులు అదునులో వరినాట్లు వేసుకోగా కాలువకు గండ్లు పడడంతో వరద ప్రవాహంతో నష్టపోయారని అన్నారు. 300ల ఎకరాలు నీటి మునగడంతో తిరిగి వరినాట్లు వేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. గండ్ల మరమ్మత్తులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందున వెంటనే పనులు పూర్తి గావించాలని సతీష్ కోరారు.

## ఘనంగా ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం

హాలియా, (ప్రభాతవార్త): సెప్టెంబర్ 10:

చిట్యాల ఐలమ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని హాలియా మున్సిపాలిటీలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించి ఐలమ్మ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు ఎడారి నరేష్, మండల అధ్యక్షులు నారాయణదాసు అంజయ్య, జూపల్లి కృష్ణ, జూపల్లి సతీష్, అనుముల మహేష్, రెబెల్లి వెంకటయ్య, దారేపల్లి శ్రీను, అనుముల దుర్గయ్య, దుండిగల వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి దానయ్య, నాంపల్లి నరేందర్, అనుముల అనిల్, పగిళ్ల సైదులు, అనుముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## గ్రామాల్లో వినాయక చవితి నవరాత్రి వేడుకలు

నడిగూడెం,సెప్టెంబర్10, (ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాలలో వినాయక చవితి నవరాత్రి వేడుకలు ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ప్రధాన కూడళ్ళలో విగ్రహాలను ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రోజుకో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పలువురు దంపతులు పీటలపై కూర్చుంటున్నారు. ఎలాంటి విఘ్నాలు జరగకుండా చేపట్టిన కార్యక్రమాలన్ని నిర్విఘ్నంగా పూర్తి కావాలని విఘ్నేశ్వరుడిని వేడు కున్నారు. పలువురు దాతలు ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ గెలుపొందిన వారికి బహుమతులను కూడా ప్రధానం చేస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి వేడుకలు జరిగేలా పోలీసు శాఖ గట్టి నిఘా ఉంచింది. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## ఐలమ్మ ఆశయాలు సాధించాలి

నడిగూడెం,సెప్టెంబర్10, (ప్రభాతవార్త :



స్థానిక సీపీయం పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని రజక వృత్తి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రజక వృత్తి సంఘం రాష్ట్ర నాయకులు కొర్లల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ... చాకలి ఐలమ్మ పోరాటాల స్ఫూర్తితో తెలంగాణలో రజాకార్లు, జమీందార్లకు వ్యతిరేకంగా పోరాటం జరిగిందన్నారు. 4వేల మంది అమరవీరులు ప్రాణాలను అర్పించారని అన్నారు. తెలంగాణ పోరాటాలు వారి ప్రాణాలు తృణప్రాయంగా ఇచ్చారని అన్నారు. ఐలమ్మ ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరస్వామి, ప్రసాద్, లింగయ్య, సాయిలు, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, రమణారెడ్డి, పిచ్చయ్య, సత్యం, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నత్రజని వాడకం తగ్గించాలి

నడిగూడెం,సెప్టెంబర్10, (ప్రభాతవార్త :

గత 15 రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో వాతావరణంలో మార్పులు వచ్చాయి. దీనికారణంగా వరిపొలాలు గాలిలోని నత్రజనిని గ్రహించి ఏపుగా పెరిగి ఆరోగ్యంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో రైతులు యూరియాను వాడవద్దని మండల వ్యవసాయ శాఖ అధికారి దేవప్రసాద్ కోరారు. యూరియా వాడితే తెగుళ్ళ భారిన పడి పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. అవసరాన్ని బట్టి యూరియాను వినియోగించాలన్నారు. ప్రస్తుత వాతావరణం కారణంగా బూజుతెగులు, పాముపొడ, అగ్గి, పొట్టకుళ్ళు, కాండం తొలుసు, తెగుళ్ళు ఆశించే ప్రమాదం ఉందన్నారు. రైతులు జాగ్రత్త వహించి ఎప్పటికప్పుడు వరి పైర్లను పరిశీలించి నివారణ చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి దేవప్రసాద్ కోరారు.

## బీఆర్ఎస్ పార్టీ ఇన్స్యూరెన్స్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 10:*



హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేటకు చెందిన అవుల వెంకన్న గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వెంకన్న బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందడం వల్ల 2 లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ చెక్కును సాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మంగళవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. కార్య క్రమంలో రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, చాపల సైదులు, నల్లగొండ సుధాకర్, సురభి రాంబాబు, మర్రి మహేష్, నల్లమోతు శంకర్, గోగు వీరశేఖర్, మర్రి మధు, గోపనబోయిన నందు, నల్లబోతు మధు, లక్ష్మయ్య, జగదీష్, శ్రీకాంత్, నితిన్, అనిల్, అచ్చయ్య, రవి, రమేష్, కిషోర్, సత్యనారాయణ, గౌస్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రతి విద్యార్థి విజయానికి కృషి చేయాలిః జిల్లా విద్యాశాఖాధికారి

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 10:*



ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి విజయానికి కృషి చేయాలని జిల్లా విద్యా శాఖాధి కారి అన్నారు. మంగళవారం అనుముల మండలంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చల్మారెడ్డిగూడెంలోని ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ప్రతి తరగతికి వెళ్లి విద్యార్థుల సామర్థ్య లను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వారికి తగు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి చదవడం, రాయడం చతుర్విధ ప్రక్రియలను సాధించినట్లు కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న, ప్రకాష్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ నిరుపేదలకు వరం

– ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి



**నిడమనూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** కళ్యాణలక్ష్మి చెకు ్కల పంపిణీ నిరుపేదలకు వరమని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం నిడమనూరు మండల పరిషత్ కార్యా లయంలో 43 మందికి కళ్యాణలక్ష్మి, ఒకరికి షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్‌తో పాటు అనేక రకాల పథకాలను ప్రవేశ పెట్టి పేద ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మాజీ జడ్పీటీసీ నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంకతి సత్యం, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో వెంకటేశం, ఉన్నం చిన్న వీరయ్య, బొల్లం శ్రీను, కొండ శ్రీనివాస్, ముంగి శివ మారయ్య, నర్సింగ్ విజయ్‌కుమార్, మేరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మి, నరేష్, మన్నెం శంకర్, ఉన్నం వీరయ్య , మంజుల శ్రీనివాస్, సంకూరి రాంబాబు, మేరెడ్డి వెంకటరమణ, శివ తదితరులు ఉన్నారు.

## విద్యాభివృద్ధిలో దివీస్ పరిశ్రమ భాగస్వామ్యం అభినందనీయం

మండల విద్యాధికారి కూకుట్ల నర్సింహ



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధిలో దివీస్ పరిశ్రమ భాగస్వామ్యం కావడం అభినందనీయమని మండల విద్యాధికారి కూకుట్ల నర్సింహ అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు సుమారు రూ. 3.31లక్షలతో దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్ యాజమాన్యం సమ కూర్చిన నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, పాదరక్షలను మంగళవారం జెడ్పి ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి కావలసిన వస్తువులను దివీస్ పరిశ్రమ సమకూర్చి అందించడం సంతోషకరమన్నారు. ఈ కార్య క్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బుస్సు అంజమ్మ, ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, వెంకట్‌రావు, పరిశ్రమ ప్రతి నిధులు, ఎస్. సాయికృష్ణ, బెల్లం గోపి, సిఆర్‌పి జయకాంత్, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వినతి

సిపిఎం సీనియర్ నాయకుడు దేశబోయిన నర్సింహ

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలని కోరుతూ నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచంద్రను సిపిఎం సీనియర్ నాయకుడు దేశబోయిన నర్సింహ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.



గ్రామాల్లో మురికికాల్వలు సక్రమంగా శుభ్రం చేయక బ్లీచింగ్ పౌడర్ విధిగా చల్లించక, దోమల నివారణకు ఫాగింగ్ చేయకపోవడంతో ప్రజలు తీవ్ర జ్వరం, డెంగ్యూ వంటి అనారోగ్య సమస్య లతో బాధపడుతున్నారని వివరించారు. అధికారులు క్షేత్రస్థాయి పర్యటనల నేపథ్యంలోనే బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, రోడ్ల వెంట, వీధుల్లోని చెత్త కుప్ప లను శుభ్రం చేసే పనులను చేపడుతున్నారని తెలిపారు. ప్రజలు సీజనల్ వ్యాధులకు గురై స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళితే ఒపికి సరిపడా మందులు లేక వైద్యులు అందుబాటులో ఉన్న మందులతోనే సరిపెడుతున్నారని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## తిప్పర్తి సురేష్‌రెడ్డి సేవలు మరువలేనివి

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** స్వర్గీయ మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ తిప్పర్తి సురేష్‌రెడ్డి సేవలు మరువలేనివని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని తెలుగుపల్లి గ్రామంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ తిప్పర్తి సురేష్‌రెడ్డి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్క రించారు. సురేష్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివని ఆయన కొని యాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రూప్స్‌కు ప్రిపేర్ అవుతున్న యువకుడు మృతి

*నార్కట్‌పల్లి , సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*



ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే కృతనిశ్చయంతో తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ గ్రూప్ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న యువకుడు గుండెపోటుతో హఠా న్మరణం చెందిన సంఘటన ఆ తల్లిదండ్రులను శోక సంద్రంలో ముంచె సింది. వివరాలలోకి వెళ్ళగా మండలంలోని చిన్నతుమ్మ గూడెం గ్రామానికి చెందిన కమ్మాలపల్లి నరేశ్ (31) తన తల్లిదండ్రులు కమ్మాలపల్లి లింగయ్య, సత్తమ్మ దంపతుల 2వ కుమారుడు వారికి దూరంగా హైదరాబాదులో గ్రూప్స్ పరీక్షలకు సన్నద్ధం అవ్వడానికి చదువుకుంటూ ఉన్నాడు.కాగా మంగళవారం నరేష్ అకస్మాత్తుగా గుండె పోటుతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు గ్రామస్తులు శోక సంద్రంలో మునిగిపోయారు.చెట్టంత కొడుకు తిరిగిరాని లోకాలకు వెళ్ళాడన్న విషయాన్ని జీర్ణించుకోలేక విలపిస్తున్న వారి రోదనలను మిన్నంటాయి.నరేష్ మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం స్వగ్రామానికి తీసుకురావడంతో వారి రోదనలు అందరి హృదయాలను కలచివేసాయి.

## అంగన్‌వాడీ సేవలను సద్వినియోగించుకోవాలి

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*



గర్భిణీలకు మరియయు బాలింతలకు, శిశువులకు పోషకాహారాన్ని అందించే అంగన్‌వాడీ సేవలను సద్వినియోగపరుచుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఏ . అం జ వ ం మ అన్నారు.మంగళవారం మండలంలోని నెమ్మాని గ్రామంలో "పోషణ మాసం" కార్యక్రమాన్ని స్థానిక అంగన్ వాడి కేంద్రంలో ఆమె నిర్వహించి మాట్లాడారు.గర్భిణీలు మరియు బాలింతలు తక్కువ ఖర్చుతో అత్యధిక పోషకాలు లభించే ఆకుకూరలు, పండ్లు, కూరగాలయను తీసుకు ఒవడంతో పాటు పరిసరాల పరిశుభ్రత పట్ల ఆమె అవగాహన కల్పించారు.శిశువులకు 6 నెలల వరకు తల్లిపాలను అందించడం వల్ల వారిలో అవసరమైన పోషకాలను పెంపొందించవచ్చని, ఆపై అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే బాలమృతం ఇవ్వాలని తెలిపారు.కార్యక్రమంలో హెల్త్ స్టాఫ్, అంగన్‌వాడి టీచర్లు పద్మ, రమ, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గుండ్రాంపల్లిని సందర్శించిన మండల ప్రత్యేకాధికారి

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామాన్ని మండల ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రావణ్‌కుమార్ మంగళవారం సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆగ్రామంలోని పల్లె ప్రకృతి వనం, వైకుంఠదామం, పారిశుద్ధ్య నిర్వహణ, డంపింగ్ యార్డు, సెగ్రిగేషన్ షెడ్, జెడ్పి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాను ఉన్నత పాఠశాల లోని డిజిటల్ తరగతులను ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించి, సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పకడ్బందీగా ప్రభుత్వ పథకాల అమలుకు అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామస్తులకు మెరుగైన పాలనను అందించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్య క్రమంలో ఎంపిడివో జయలక్ష్మి, ఎంపివో రమేష్, ఎంఈవో కూకుట్ల నర్సింహా, ఏపిఎం పద్మ, ఏపివో వనం శ్రీలత, గ్రామపంచాయతీ కార్య దర్శి, ఎం. కృష్ణయ్య, సిఆర్‌పి జయకాంత్, టిఏ బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గంలో ఫలిస్తున్న వ్యూహం

...బెల్ట్ షాపులు వేస్తున్నామంటూ స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న నిర్వాహకులు

.. అభినందించి,సన్మానించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

..హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న మహిళలు

..పల్లెల్లో సామాజిక రుగ్మతలు రూపుమాపే ఆరోగ్య వాతావరణంవైపు అడుగులు



**మునుగోడు,10సెప్టెంబర్,ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గంలో మార్పు మొదలైంది. క్రమ క్రమంగా బెల్టు షాపులను తామే మూసి వేసామంటూ ముందుకు వస్తున్నారు నిర్వాహకులు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచినాటి నుండి గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించవద్దని పెద్ద ఉద్యమాన్ని చేపట్టారు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి. గ్రామంలోని ప్రతి బూత్‌లో మహిళలు ,పురుషులతో కలిసి బెల్టు షాపుల నిర్మూల కమిటీలు వేశారు. ఆ కమిటీల ద్వారా విచ్చలవిడి మద్యం అమ్మకాలను అరికట్టాలని నిర్ధేశించారు.ఎమ్మెల్యే ఆదేశాలమేరకు బెల్ట్‌షాపుల నిర్మూల కమిటీలు గ్రామాలలో మద్యం అమ్మకాన్ని అరికడుతున్నారు. మునుగోడు నియోజక వర్గంలో ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించడానికి , సమాజ శ్రేయస్సు కోసం స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం ఫలితాలను ఇస్తోంది.రాజగోపాల్‌రెడ్డి మాటలను ప్రజలు అర్థం చేసుకోవడం మొదలుపెట్టారు.బెల్ట్ షాపులు నిర్వహించే నిర్వాహకులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బెల్ట్ షాపులను మూసివేస్తున్నారు.మునుగోడు మండలం ఊకొండి గ్రామానికి చెందిన బోయినపల్లి శంకరయ్య, బోయినపల్లి వెంకన్నలు దశబ్ద కాలంనుండి గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారు.శాసన సభ్యుడు మునుగోడు ప్రజల కోసం చేస్తున్న ఈ మంచి కార్యానికి తమ మద్దతు ఇస్తూ నిర్వాహకులు బెల్ట్ షాపులను స్వచ్ఛందంగా మూసివేశారు.ఈ సందర్భంగా శంకరయ్య,వెంకన్నలను ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు. ఇంతమంచి నిర్ణయం తీసుకున్న శంకరయ్య,వెంకన్నలకు అన్ని రకాలుగా తన సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం అమ్మడంవల్ల ఎక్కడపడితే అక్కడ మద్య దొరకడంతో గ్రామస్తులు మద్యానికి బానిసలవతూ అనారోగ్యం పాలవుతూ ఆర్థికంగా చితికిపోతున్న సంఘటనల ఆవేధన నుండి మద్యం అమ్మకాలను తగ్గించాలని ఆలోచన పుట్టిందని తెలిపారు. గత పది సంవత్సరాలో గ్రామాలలో మద్యం తాగి చనిపోయిన వాళ్ల సంఖ్య చూస్తే బాధగా ఉందని,చిన్న వయసులోనే భర్తలను కోల్పోయి కుటుంబ భారాన్ని మోయలేక చాలామంది ఆడపడుచులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ఆవేధన వ్యక్తం చేశారు.తన ఆలోచన మొత్తం మునుగోడు అభివృద్ధితోపాటు తాగుడు అనే సామాజిక మహమ్మారిని తగ్గించాలనేదే తన ప్రయత్నమని , ఈ ప్రయత్నంలో తనపై వ్యతిరేకత వచ్చినా కూడా వెనక్కి తగ్గనని తేల్చి చెప్పారు.నియోజకవర్గంలోని 159 గ్రామాలోల ప్రతి బూత్‌లో బెల్ట్ షాపుల నిర్మూలన కమిటీలు ఇప్పటికే పూర్తయ్యాయని , ఇవే కమిటీల ద్వారా గ్రామాల అభివృద్ధి కూడా చేపడతామని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. ఊకొండి గ్రామానికి చెందిన శంకరయ్య,వెంకన్నల లాగా బెల్ట్‌షాపులు నిర్వహించే ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా మూసివేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షునిగా తేలుకుంట్ల చంద్రశేఖర్

చండూరు,10సెప్టెంబర్,ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా చండూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన న్యాయవాది,ప్రముఖ వ్యాపారవేత్త తేలుకుంట్ల చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునికి ఎన్నికకు చండూరు రెవెన్యూ పట్టణానికి చెందిన తేలుకుంట్ల చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల అధికారి ఇరుకుల్ల రామకృష్ణ ప్రకటించారు. రెవెన్యూ డివిజన్‌కు చెందిన అన్ని మండలాలకు చెందిన అధ్యక్షులు అంతా ఏకగ్రీవంగా తేలుకుంట్ల చంద్రశేఖర్‌ను బలపరచగా,ఆయనను నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా ప్రకటించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌ను పలువురు సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ



కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ,పానగంటి మల్లయ్య, ఇరుకుల్ల రామకృష్ణ,మాజి జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, చండూరు, నాంపల్లి, మునుగోడు, గట్టుప్పల్,మర్రిగూడ మండలాల వైశ్య సభ్యులు తేలుకుంట్ల జానయ్య,సముద్రాల వెంకన్న, మంచుకొండ సంజయ్, కర్నాటి శ్రీనివాస్, సోమ నర్సింహ,గట్టు రాజశేఖర్, తాడిశెట్టి సంతోష్, సాగర్, తడకమల్ల శ్రీధర్,మిర్యాల శ్రీను, బిక్కుమాళ్ల విశ్వరాథం, ఆనంద్, నాగరాజు, సురేష్, భూపతయ్య,తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి

చండూరు,10సెప్టెంబర్,ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు,వీరనారి చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివని మడేలేరియ దేవాలయం కమిటి చైర్మన్ భూతరాజు దశరథ అన్నారు.మంగళవారం ఆమె 39వ వర్థంతి సందర్భంగా చండూరు చాకలి ఐలమ్మ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ పట్టణంలో స్థానిక సాయి దుర్గ కాంప్లెక్స్‌లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దశరథ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన తెగువ తరతరాలకు స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. ఆరోజుల్లో దొరల పెత్తనాన్ని ధిక్కరించిన బహుజన ధీరవనితగా ఐలమ్మ అనేక ప్రజా పోరాటాలకు స్ఫూర్తినిచ్చారని గుర్తు చేశారు. ఐలమ్మ ఆదర్శాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో భూతరాజు దేవయ్య, సంగెపు మల్లేష్, భూతరాజు వెంకన్న, అయితరాజు మల్లేష్,శంకర్,భూతరాజు సత్తయ్య, నాగిళ్ల భిక్షం,సంగెపు వెంకటేష్, భూతరాజు నరేష్,భూతరాజు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశిస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

...వెంకట్రాములు

**చింతపల్లి,10సెప్టెంబర్,ప్రభాతవార్త:** వినాయక చతుర్థిని పురస్కరించుకుని గడియ గౌరారం గ్రామంలో అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు గ్రామస్తులు. ప్రముఖ వ్యాపారవేత్త వరికుప్పల వెంకట్రాములు ,ఉజ్జిని ఏడుకొండల్‌రావు, ఉజ్జిని నరేందర్‌రావు,గుణమోని జంగయ్య మంగళవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ మనుషుల మద్యన సోదరభావాన్ని పెంపొందించేందుకు నవ రాత్రులను గడియగౌరారం ప్రజలందరూ భక్తి భావంతో పూజలు జరుపుకోవాలని కోరారు.అదేవిదంగా వినాయక చవితి ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుత వాతావరనంలో ప్రజలందరూ పూజలు చేసుకోవాలని సూచించారు.విఘ్నాలు తొలగించే వినాయకుడికి కృప గ్రామ ప్రజలందరిపై ఉండాలని ,పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశు సంపద వృద్ధి చెందాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జానీ, ప్రభాకర్, శ్రీను, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.






## అంగన్వాడీ చిన్నారులకోసం ఆటవస్తువులు అందజేత

మునుగోడు,10సెప్టెంబర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం 2కు మునుగోడు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు తన సొంత ఖర్చులతో ఆటవస్తువు లను మంగళవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే పిల్లలకు విద్యతోపాటు ఆటలను కూడా నేర్పించాలని అన్నారు. నేటి బాలలే రేపటి సమాజాన్ని ముందుకు నడిపించే పౌరులుగా తీర్చిదిద్దాలని అంగన్వాడీ టీచర్లను కోరారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ మిర్యాల వెంకన్న, మాజి ఎంపిటిసి పందుల భాస్కర్,మాజి వార్డు సభ్యులు రావిరాల కుమారస్వామి,వనం సైదులు, రేవెల్లి మల్లేష్, దొమ్మాటి లింగస్వామి, దుబ్బ రవి, అందోజు మల్లాచారి, అంగన్వాడీ టీచర్లు పగిల్ల పద్మ,తిరందాసు లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక పూజలు

చండూరు,10సెప్టెంబర్,ప్రభాతవార్త:



చండూరు పట్టణంలో గల మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న ఇంటి సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక పూజా కార్యక్రమంలో మంగళవారం నర్సింగ్‌గౌడ్, నీరజ దంపతులు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**దేవరకొండ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 10 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మంగళవారం పంపిణీ చేసి, అనంతరం సిఎంఆర్ఎఫ్ చెక్కులను కూడా లబ్దిదారులకు అందజేశారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సంతోష్ కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లోకసాని శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపిపి జాని యాదవ్, దేవేందర్ నాయక్, పున్న వెంకటేశ్వర్లు, హనుమంతు వెంకటేష్‌గౌడ్, కిన్నెర హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

*నకిరేకల్ 10 ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో భూమి కోసం, భుక్తి కోసం, పేదల విముక్తి కోసం ఉద్యమించిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. మంగళవారం నకిరేకల్‌లోని నర్రా రాఘవరెడ్డి భవనంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని భాజపా హిందు ముస్లిం పోరాటంగా వక్రీకరించడాన్ని తీవ్రంగా ఖండించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటమంతా వెట్టిచాకిరి, దున్నేవాడికి భూమి కావాలని డిమాండ్‌తో సాగిందన్నారు. నాటి వీర తెలంగాణ స్ఫూర్తితో సమస్యలు లేని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి వ్యవసాయ పెట్టుబడుల సహాయం కోసం ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని కోరారు. రుణమాఫీలో భాగంగా 2 లక్షలు మాఫీ గాని వారికి వెంటనే మాఫీ అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. మురికి కాలువలుగా మారిన అన్ని రకాల రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయాలన్నారు. రోడ్లు మురికి కాలువలుడా మారడంతో ప్రజలకు పెద్ద ఎత్తున విష జ్వరాలు వస్తున్నాయని అన్ని రకాల విష జ్వరాలను ఆరోగ్యశ్రీలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్పోరేట్ చేతిలో కీలుబొమ్మగా ప్రధానమంత్రి పనిచేస్తున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువులు ధరలు పెరగడంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఉందన్నారు. ప్రైవేట్ కంపెనీలను కార్పోరేట్ పెద్దలను ప్రోత్సహించడానికే ధరలను పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన వెంకులు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మరియు మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు బచ్చుపల్లి ప్రకాశరావు, టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి మర్రి వెంకటయ్య, ఒంటెపాక కృష్ణ, అంబేద్కర్, ఆదిమల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి

సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చిన్నవెంకులు



**కేతేపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** కేతేపల్లి మండల కేంద్రంలో సిపిఐఎం పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు అమరజీవి కామ్రేడ్ చిట్యాల ఐలమ్మ (చాకలి ఐలమ్మ) వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చిన్న వెంకులు ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలని ఉద్దేశించి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం బాంచన్ నీ కాల్మొక్త దొర అన్న బడుగు జీవుల చేత బందుకు పట్టించి అతి క్రూరమైన విసునూరు రామచంద్రరెడ్డి అఘాయిత్యాలకు ఆగడాలకు వ్యతిరేకంగా శివంగిలా తిరగబడి సాయుధ పోరు సల్పి తెలంగాణలో నిజాం సైన్యం భూస్వాములు పటేల్ పట్వారిలకు ధీటుగా నిలబడి పోరాట రణ నినాదాన్ని వినిపించినటువంటి వీరనారి ఐలమ్మ, దొరల గడీల నుంచి ఉరికించిన వీరవనిత ఆమే ధైర్యసాహసం పోరాట స్ఫూర్తితో ఎర్ర జెండా ఆధ్వర్యంలో జరిగే ప్రజా పోరాటాల్లో యువత ముందు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు లకపాక రాజు మండల పార్టీ నాయకులు బండమీది అంజయ్య, రమేష్, మహిళా సంఘం నాయ కులు కోదాటి లూయిసా గండమల్ల మరియమ్మ, బొందెకోళ్ళ అమృతమ్మ, మండల శాంతగోగు లక్ష్మమ్మ మరియు ఇతర మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాటస్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనియం

*చిట్యాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:*



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి, నేటి మహిళలకు, యువతకు ఆదర్శప్రాయమని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. స్థానిక మేకల లింగయ్య భవన్‌లో జరిగిన ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెట్టిచాకిరి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జరిగిన మహత్తర పోరాటం తెలంగాణ సాయుధ పోరాటమని, ఆపోరాటంలో కీలక పాత్ర పోషించి, భూస్వాములను, దొంరలను ఎదిరించిన వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, రజక సంఘం జిల్లా నాయకులు ఐతరాజు నరసింహ, ఐతరాజు యాదయ్య, రుద్రారపు పెద్దులు, పాలమాకుల అర్జున్, జిట్ట స్వామి, పిల్లలమర్రి వెంకటేశం, చెరుపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్‌ను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి

*కేతేపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:*



మండల ప్రత్యేక అధికారి జె. హరీష్ కొత్తపేట గ్రామ పంచాయతీ విజిట్ చేసి శానిటేషన్, ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా శ్మశాన వాటికలో వాటర్, పవర్ సప్లై గురించి పరిశీలించినారు. పల్లె ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలు లేకుండా, సెగ్రిజేషన్ షెడ్, సైడ్ కాలువలు రోడ్ల వెంబటి పిచ్చి మొక్కలు లేకుండా చేయాలని, ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసినారా లేదా అని పరిశీలించారు. జెడ్పిహెచ్‌ఎస్, పిఎస్ పాఠశాలలు పరిశీలించి శానిటేషన్ మధ్యాహ్న భోజనం మరియు అంగన్వాడీ సెంటర్ పరిశీలించారు. రోడ్ల వెంబటి పిచ్చిగడ్డి వెంటనే తీసివేయాలని చెప్పడం జరిగింది. గ్రాస్ కట్టింగ్ మిషన్ కొనుగోలు చేసిన దానితో నేటి నుండి కటింగ్ చేయిస్తున్నామని కార్యదర్శి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బి. శ్రీనివాస్‌రావు, ఎంపిఓ నాగమణి, పిఎస్ నాగమణి పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

*కేతేపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మదని విసునూరు దొరల నిరంకుశ పాలనకు ఎదిరించి తెలంగాణ ప్రజల పోరాటస్ఫూర్తిని దేశ మంతా చాటిన వీరనారి ఐలమ్మ స్ఫూర్తితో ఆమె ఆశయాలకు అనుగుణంగా నేటి యువత నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘాల ప్రతినిధులు వి. సైదులు, వి. మధు భూషిణి, వి. లక్ష్మణ, కేతేపల్లి గ్రామపంచాయతీ మాజీ కోఆప్షన్ సభ్యులు చందా రాంమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జటంగి వెంకటనర్సు, కోట పుల్లయ్య, ఎన్. మంగమ్మ, ఆంధ్రయ్య, ముత్తయ్య, శివాలయం కమిటి అధ్యక్షులు ఎ. కేశవరెడ్డి, బిజెపి నాయకులు జానయ్య, జెజె కన్‌స్ట్రక్షన్ అధినేత సంకోజు జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి ఖోఖో క్రీడా పోటీలు

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నల్లగొండ వారి ఆధ్వర్యంలో 1985-86 పదో తరగతి పూర్వ విద్యార్థుల సహకారంతో మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలురు, బాలికలకు అండర్ -14, అండర్ -17 విభాగాలలో మండల స్థాయిలో ఖోఖో క్రీడోత్సవాలను ఆట్టహసంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో అండర్ - 14 బాలికల విభాగంలో ప్రథమ స్థానం జెడ్పి ఉన్నత పాఠశాల పెద్దకాపర్తి, ద్వితీయ స్థానంలో జెడ్పి ఉన్నత పాఠశాల చిన్నకాపర్తి జట్లు, అండర్ -14 బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో జెడ్పి ఉన్నత పాఠశాల పెద్దకాపర్తి, ద్వితీయ స్థానంలో లయోలా స్కూల్ చిట్యాల జట్లు, అండర్ -17 బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో జెడ్పి ఉన్నత పాఠశాల పెద్దకాపర్తి, ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నకాపర్తి జట్లు అండర్ 17 బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో జెడ్పి ఉన్నత పాఠశాల పెద్దకాపర్తి, ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్లు విజేతలుగా నిలిచారు. వీరికి క్రీడాకప్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, పూర్వ విద్యార్థులు కొయగూర శ్రీనివాస్, ఏదుళ్ళ ప్రభాకర్‌రెడ్డి, పొట్లపల్లి వెంకన్నగౌడ్, ముద్దసాని రమణారెడ్డి, నీలకంఠం నరేష్, వల్లందాసు విద్యాసాగర్ రావు, సప్పిడి మోహన్‌రెడ్డి, గంగాపురం భాస్కర్, వెలకుర్తి సువర్ణాచారి, బ్రహ్మయ్య, శంభులింగం, రమణ, శ్రీదేవి, జానకి, జ్యోతి రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నర్సమ్మ మృతి పట్ల సంతాపం తెలిపిన దూదిమెట్ల

**నార్కట్‌పల్లి , సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** మండలంలోరి కొంపాకగూడెం గ్రామానికి చెందిన కొమ్మనబోయిన మల్లేష్ మాతృమూర్తి నర్సమ్మ మంగళవారం అకాల మరణం చెందారు.ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆమె పార్థివ దేహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో తాజా మాజీ సర్పంచ్‌లు కొమ్మనబోయిన మల్లేష్, కొత్త నర్సింహ్మా తదితరులు ఉన్నారు.



# నూటికి నూరు శాతం గ్రామ పరిపాలన పద్ధతి ప్రకారం జరగాలి






## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** నూటికి నూరు శాతం గ్రామ పరిపాలన పద్ధతి ప్రకారం జరగాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బంది పడరాదని ఆయన అన్నారు. ఇందుకుగాను గ్రామస్థాయిలోని అన్ని సంస్థలు సక్రమంగా పనిచేయాలని ఒకవేళ ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహించిన తప్పు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంగళవారం ఆయన కలెక్టర్ కార్యాలయం నుండి మండలాల ప్రత్యేక అధికారులు, మండలస్థాయి అధికారులు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, సీజనల్ వ్యాధులు తదితర అంశాలతో పాటు, గ్రామస్థాయి పరిపాలనను సక్రమంగా నిర్వహించేందుకు ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఇందులో భాగంగా ఈ మంగళవారం మండలాల ప్రత్యేక అధికారులు మండలాల్లోని ఎంపిక చేసిన గ్రామాలలో సందర్శించి ప్రత్యేకంగా పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధులు, వివిధ ప్రభుత్వ సంస్థలు, రహదారులకు ఇరువైపుల నాటిన మొక్కలు, ప్రభుత్వ సంస్థల పనితీరుపై తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని తన ఆదేశాల మేరకు పరిస్థితులను తెలుసుకునే విషయమై ఆయన మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ గణేష్ నిమజ్జనంపై మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జనం జరిగే అన్ని ప్రదేశాలలో కనీస ఏర్పాటు చేయాలని గ్రామ మండలాల్లో ఎంపిడిఓ నోడల్ అధికారిగా మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్‌గా నోడల్ అధికారిగా వ్యవహరించాలని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏలాంటి ప్రాణ నష్టం లేకుండా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని శాఖలు ఎంపిడిఓలకు, మున్సిపల్ కమిషనర్లకు సహకరించాలని శానిటేషన్, లైటింగ్, బ్యారికేడింగ్, తాగునీరు, క్రేన్లు, స్విమ్మర్ల ఏర్పాటు వంటివి తప్పనిసరిగా చేయాలని ఈ విషయంలో ఆర్డివోలు, డిఎస్పీలు, సంబంధిత అధికారులు సిబ్బందితో మరోసారి సమావేశం ఏర్పాటు చేసి ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. నిమజ్జనం చేసేందుకు ప్రత్యేకించి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ తరఫున మనసులను ఏర్పాటు చేయాలని మండపాల వద్ద శానిటేషన్ సరైన విధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఊరేగింపు బయలుదేరే రూట్‌తో పాటు నిమజ్జనం చేసే చోట పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రంగా ఉంచాలని ఏలాంటి సంఘటన లేని నిమజ్జనమే ధ్యేయంగా పనిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఆర్డివోలు, డిఎస్పీలు, పోలీసు అధికారులు మరోసారి గణేస్ నిమజ్జనం జరిగే ప్రాంతాలను సందర్శించి అన్ని ఏర్పాట్లను పరిశీలించాలని పరిశీలించాలని తాగునీటి వనరుల వద్ద నిమజ్జనం జరగకుండా ముందే తెలియజేయాలని చెప్పారు. మిర్యాలగూడ నుండి సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో మూడు చోట్ల గణేష్ నిమజ్జనానికి చర్యలు తీసుకుంటున్నామని ఇందుకు గాను అన్ని ప్రాంతాలను సందర్శించడం జరిగిందని ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆయా మండలాల వారిగా మండల ప్రత్యేక అధికారులతో మంగళవారం గ్రామాలలో వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. కాగా ఒక గ్రామంలో పంచాయతీ కార్యదర్శి లేకపోవడం, ఎంపిఓ లేకపోవడం, పాఠశాలలో టీచర్ల మధ్య సఖ్యత లేకపోవడం వన మహోత్సవం కింద నాటిన బ్రతికిన మొక్కల శాతం తక్కువగా ఉండడం వంటి అంశాలను ప్రత్యేక అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ శానిటేషన్ విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని అలాగే గ్రామస్థాయి సిబ్బంది మొదలుకొని జిల్లా స్థాయి వరకు అధికారులు, సిబ్బంది విధుల సమయంలో ఖచ్చితంగా విధులలో ఉండాలని నూటికి నూరుశాతం మొక్కలు బతకాలని ఈ విషయంలో ఎవరి నిర్లక్ష్యం వహించిన వచ్చే వారం సస్పెన్షన్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రహదారులకు ఇరువైపులా అలాగే సంస్థలలో తప్పనిసరిగా మొక్కలు కనబడాలని లేనట్లయితే ఆడిటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. గ్రామాలలో సెగ్రిగేషన్ షెడ్లు తప్పనిసరిగా ఉపయోగంలో ఉండాలని అన్నారు. వచ్చేవారం పరిస్థితులలో మార్పు రాకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఇందుకు గాను ఎంపిడిఓ, ఎంపిఓ, ఎపిఓ, ఏపిఎంలు మరోసారి సమావేశం ఏర్పాటు చేసుకోని గ్రామ పరిపాలనలో పూర్తిస్థాయిలో మార్పు వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. చిట్యాలలో పాఠశాల ఉపాధ్యాయుల మధ్య సమన్వయం లేకపోవడంతో సంబంధిత హెడ్మాస్టర్‌కు మేము జారీ చేయాలని ఆదేశించారు. చందంపేట మండలం పోలేపల్లిలో పంచాయతీ సెక్రటరీ అందుబాటులో లేకపోవడంతో సస్పెండ్ చేయాలని ఆదేశించారు. అలాగే ఎంపిడిఓలు, ఎంపిఓలు పర్యవేక్షణ సరిగా లేకపోవడంపై ఎంపిడిఓకు మెమో జారీ చేయాలని ఆదేశించారు. గుర్రంపోడు ఎంపిడిఓ కంపోస్ట్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు గాను ఎంపిడిఓకు మెమో జారీ చేయాలని జడ్పి సిఈఓను ఆదేశించారు. అవెన్యూ ప్లాంటేషన్ సరిగా లేకపోవడం ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ సైతం సరిగా లేనందుకు గాను వేములపల్లి ఎంపిడిఓకు, ఎంపిఓకు మెమోలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా అధికారులు, మండల అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# వినాయక నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి





**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 10:**

అలీనగర్ 14వ మైలు సమీపంలో ఉన్న సాగర్ ఎడమ కాల్వ బ్రిడ్జీ వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మిర్యాలగడూ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, స్థానిక సంస్థల అదనపు కలెకర్టర్ పూర్ణచంద్ర అధికారులను అదేశించారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 14వ మైలు వద్ద నిర్వహించే నిమజ్జన ప్రదేశాన్ని మంగళవారం వారు సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. అలీనగర్ వద్ద నిర్వహించే గణేష్ నిమజ్జనం సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యంగా భారీకేడింగ్, క్రేన్లు, లైటింగ్, గజ ఈతగాళ్లు, ఏర్పాటు చేయాలని నిమజ్జన ప్రదేశంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి నేలను చదును చేయాలని అధికారులను అదేశించారు. నిమజ్జన ప్రదేశంలో శానిటేషన్ పాగు తాగునీరు, గజ ఈతగాళ్లు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వారి వెంట అదనపు ఎస్పీ రాములునాయక్, తహసీల్దార్ జయశ్రీ, మున్సిపాల్ కమీషనర్ రామదుర్గారెడ్డి, మున్సిపాల్ చైర్‌పర్సన్ సలహాదారులు యడవల్లి నరేందర్‌రెడ్డి, ఎస్.ఐ. సతీష్‌రెడ్డి, ఎలక్ట్రిసిటీ డీఈ, ఏఈ, అర్‌అండ్‌బీ ఏఈ, ఇరిగేషన్ డీఈ తదితరులు పాల్గొన్నారు.




## ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలి: సీపీఎం నేతలు


*నల్లగొండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో భూమి,భుక్తి, విముక్తికై తదితర ప్రజా సమస్యలపై ఉద య్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి అయిలయ్యలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో చాకలి ఐలమ ్మ 36వ వర్ధంతి సభ జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్యలు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని బీజేపీ హిందు, ముస్లిం పోరాటంగా వక్రీకరించడాన్ని తీవ్రంగా ఖండించారు. నిత్యావసర వస్తువుల దరలు పెరగడంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఉందన్నారు. ప్రైవేట్ కంపెనీలను, కార్పోరేట్ పెద్దలను ప్రోత్సహించడానికే ధరలను పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు బండ శ్రీశైలం, సయ్యద్ హాశం, సీహెచ్ లక్ష్మినారాయణ, ఎండీ సలీం, పి.నర్సిరెడ్డి, గంజి మురళీధర్, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, నలపరాజు సైదులు,మన్నెం భిక్షం, కోట్ల అశోక్ రెడ్డి, బొల్లు రవీంద్ర కుమార్, ధనుంజయ్, సైదాచారి, బూతం అరుణకుమారి, గాదె నర్సింహ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ ధైర్య సాహసాలు భావితరాలకు స్ఫూర్తి

-నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



**నల్లగొండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ చూపిన తెగుల ధైర్యసాహసాలు భావితరాలకు స్ఫూర్తిని కలిగిస్తాయని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట వీర మహిళ చాకలి ఐలమ ్మ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సాగర్ రోడ్డులోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కటికం సత్తయ్యగౌడ్, మున్సిపల్ కోఆప ్షన్ సభ్యులు కొండూరి సత్యనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ మిర్యాల యాదగిరి, చెన్నయ్య, పగిళ్ల సైదులు, వెంకన్న, బడుపుల శంకర్, గణేష్, తగుళ్ల శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## లింగోటంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**చౌటుప్పల్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటం గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆమె తెలంగాణ సాయుధ పోరాటంలో చూపిన విరోచిత పోరాటం నేటి యువతరానికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి రాష్ట్ర నాయులు ఉప్పు క్రిష్ణ తదితరులున్నారు.

# కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

నాగార్జునసాగర్ 10 ప్రభాతవార్త

నాగార్జునసాగర్‌లోని కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది యొక్క హాజరు వివరాలను పరిశీలించారు. వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. రక్త పరీక్షల వివరాలు అడిగి తెలుసుకొని రిపోర్టులు త్వరగా వచ్చే విధంగా చూడాలని సిబ్బందిని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యులు సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులలో నిర్లక్ష్యం వహించకుండా రోగులకు సకాలంలో చికిత్స అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమలా నెహ్రూ ఆసుపత్రి సూపరింటెండెంట్ భానుప్రసాద్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, వైస్ చైర్మెన్ ఆదాసు నాగరాణి, 9వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, పగడాల నాగరాజు, రంగారెడ్డి, షేక్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిని కొనసాగించాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, సూర్యాపేట:



చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిని కొనసాగించుటకు అందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని, చాకలి ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఆనాటి పాలకులు ఏ విధంగా ప్రజలను హింసించారో తన పోరాటం ద్వారా ప్రపంచానికి తెలిపిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి గొప్ప చరిత్ర ఉందని, తెలంగాణ కోసం గొప్ప పోరాటాలు చేసిన వారిలో చాకలి ఐలమ్మ ఒకరని కలెక్టర్ తెలిపారు. గత పోరాట ఫలితాలే నేటి స్వాతంత్ర్య తెలంగాణ అని, వాటి బీజాలను నేటి వ్యక్తులు మార్చిపోతున్నారని, ప్రజలలో చైతన్యం తీసుకొచ్చిన పోరటయోధులను గుర్తు పెట్టుకోవాలని కలెక్టర్ కోరారు. చదువుతోనే ప్రజలలో చైతన్యం కలుగుతుందని, స్థిరమైన ప్రణాళిక తీసుకొని అందరం కలిసి పరిష్కారం కోసం అన్వేషించాలి. సమాజంలో వెనుకబడిన వారికి సాయం అందించేందుకు ముందుకు రావాలని, సమాజంలో ఎన్నో అవకాశం వస్తుంటాయి వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు పోవాలని కలెక్టర్ సూచించారు. చాకలి ఐలమ్మ ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని పోరాడాలని, సమాజంలో మహిళలు ముందుకు వచ్చినప్పుడు అసలైన చైతన్య కలుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. మహానుభావుల ఆశయాలు, ఆకాంక్షలు స్ఫూర్తిని కొనసాగించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధి అధికారి అనసూయ, డిటిఓ రవికుమార్, డిడబ్ల్యూఓ నరసింహారావు, టీఎన్జీవో సెక్రటరీ దున్న శ్యామ్, డిసిడిఓలత, డిఇఒ అశోక్, డిటిడిఓ శంకర్, చాకలి ఎస్సీ సాధన కమిటీ చైర్మన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ నాగయ్య, రజక ఉద్యోగుల సంగం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎమ్. అచ్చయ్య, జిల్లా అధ్యక్షులు ఉపేందర్, రజిత ఉద్యోగుల జిల్లా వైస్ ప్రెసిడెంట్ జై సైదులు, చాకలి ఎస్సీ సాధన కమిటీ మహిళా నాయకురాల్లు ఏ పద్మ, సిహెచ్ యాకలక్ష్మి, కే. నిర్మల, బి. శైలజ, ప్రజాసంఘాలు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల పరిశుభ్రతకు కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ



మేళ్లచెరువు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల స్థాయి గ్రామ పంచాయితీ కార్యదర్శుల సమావేశంలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మా ట్లాడుతూ గ్రామాల పరిశుభ్రతకు అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గ్రామాలు శుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అ న్నారు. ప్రతి నిత్యం గ్రామంలోని అన్ని పురవీధులను, మురికి కాలువలను పరిశుభ్రంగా ఉంచాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, దోమల మందులను పిచికారీ చేయా లని, దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని, శానిటేషన్, క్లోరినేషన్, ప్లాంటేషన్ కార్య క్రమాలలో శ్రద్ధ తీసుకోవాలని, తాగు నీరు కలుషితం కాకుండా చూడాలని, శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయాలని, దోమలను, ఈగలను పూర్తి స్థాయిలో నివారించి డెంగ్యు, మలేరియా, చికెన్ గున్య, టైఫాయిడ్ లాంటి జ్వరాలను, సీజనల్ వ్యాధులను నివారించాలని కోరారు. పల్లె ప్రకృతి వనాలలో, వన మహోత్సవంలలో చెట్లను పెంచేందుకు శ్రద్ధ చూపాలని కోరారు. మారిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 13వ తేదీన ఓటర్ల ముసాయిదా ప్రకటించాలని, 14వ తేది నుండి 21వ తేది వరకు అభ్యంతరాలు స్వీకరించాలని, 18న జిల్లా స్థాయిలో, 19న మండల స్థాయిలో ఎంపిడివోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి సందేహాలపై, అభ్యంతరాలపై చర్చించాల ని, 26వ తేది జిల్లా పంచాయితీ అధికారులు అభ్యంతరాలపై తుది నిర్ణయం తీసుకుంటారని, 28వ తేది వార్డుల వారీ ఓటర్ల తుది జాబితాలను ప్రకటిస్తారని తెలి పారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ సిబ్బంది, గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండి సక్ర మంగా సేవలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపివో తిరునగరు గోపి, అబ్దుల్ సుభానీ, మహ మ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మో సిన్, పందిళ్లపల్లి గురవారెడ్డి, కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగేంద్రబాబు, గుగులోతు నాగలక్ష్మి, షేక్ రషీద్, బండి రామకృష్ణ, కాంపాటి వెంకటేశ్వర్లు,శ్యాంకుమార్, గోరుగంటి దీప్తి, చక్కెర రాజశేఖర్‌రెడ్డి, షేక్ అబ్దుల్ రహమాన్, మండల పరిషత్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి మహిళ యోధురాలిగా ఎదగాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



తెలంగాణ సాయుధపోరాట యోధురాలు, తొలి భూ పోరాట ఉద్యమకర్త, తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాటిన ధీరవనిత చిట్యాల(చాకలి)ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి మహిళ యోధురాలిగా ఎదగాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. మంగళవారం ఐలమ్మ వర్ధంతిసందర్భంగా స్థానికంగా ఆమె విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధపోరాట యోధురాలిగా లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ధీర మహిళ ఐలమ్మ అన్నారు. భూమి కొరకు భుక్తి కొరకు, వెట్టిచాకిరి విముక్తి కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన ఐలమ్మ, కుల, మత, ప్రాంతీయ విభేదాలు లేకుండా పేదల సంక్షేమం కొరకునిరంతరం పోరాడిన ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సంక్షేమం కొరకు పాటుపడాలన్నారు. ఆమె జీవితం ఎందరికో ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ రాజు, నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, తలకొప్పుల సైదులు, రజక సంఘం అధ్యక్షులు దుర్గయ్య, సలీం, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి, శరత్, తుకారాం, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి: వరలక్ష్మిమిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్‌బోర్డు 15వ వార్డులో వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి ఐద్వా ఆధ్వర్యంలోమంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి మాట్లాడుతూ చాకలి ఐలమ్మపోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని, రజాకార్ల గుండెల్లో గుబులు పుట్టించిన ధీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు. ఆమె వెంట ఐద్వా నాయకురాలు అరుణ, మంగమ్మ, లక్ష్మి, ఎల్లమ్మ,పుల్లమ్మ, మనీ, విజయ, సుజాత, అలివేలు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో వినాయక స్వామివారికీ ఘనంగా గరిక పూజ

రాజాపేట ప్రభాతవార్త:

వినాయక నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కొలువుతీరిన విఘ్నేశ్వర స్వామివారికి గరిక పూజతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంత్రోచ్చారణలు చేయగా, ఉప్పల శ్రీనివాస్ అన్నపూర్ణ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. గరిక పూజ విశేషతను ఆలయ అర్చక స్వాముల భక్తులకు వివరించారు. అనంతరం మంగళహారతులతో మహిళలు శ్రీ స్వామివారిని కొలిచి ప్రత్యేక పాటలు పాడారు. అనంతరం ఆశీర్వాదం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. రాత్రివేళ ఆర్యవైశ్యులు భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మార్త జగదీశ్వర్, ఇమ్మడి నర్సిములు, నంగునూరి రాజు, నంగునూరి సోమయ్య, ఉప్పల శ్రీనివాసులు, పులిగిల్ల శ్రీనివాసులు, పెద్ది సంతోష్, పుల్లూరు శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, బుడమ నిశాంత్, బుడమ యశ్వంత్, బుడమ అగస్త్యరాం, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములు మఠంల రామేశ్వర్ దాస్ మహంత్, మాశెట్టి శ్రీనివాసులు, పొన్న సంతోష్, చామకూర భద్రయ్య, ఉప్పల రమేష్ తదితరులు ఉన్నారు. అంతకుముందు ఆలయంలోని సకల దేవత మూర్తులకు నవరాత్రి ఉత్సవాల గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు.



# అఘాయిత్యాలు, దురాగటాలపై ముందుగా పోలీస్‌కు సమాచారం ఇవ్వండి

-మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త)




సమాజంలో మహిళలు విద్యార్థినిల పట్ల జరగబోయే అఘాయిత్యాలను, దూరాగటనలను ముందుగా పసిగట్టి పోలీసులకు 100కాల్ ద్వారా,టీసేఫ్ యాప్ డౌన్లోడ్ ద్వారా సమాచారం ఇవ్వాలని మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు అన్నారు. మంగళవారం స్థానిక మీనా మహిళా ఇంజనీరింగ్‌కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం ప్రవేశం పొందిన విద్యార్థినుల పరిచయ కార్యక్రమంలో షీటీమ్ అధ్వర్యంలో సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమం ప్రభావం అనే అంశంపై నిర్వహించిన ప్రేరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలుప్రస్తుతమున్న పరిస్థితుల్లో అభద్రతాభావంతో కాకుండా అందుబాటులో ఉన్న అధునిక సాంకేతికతను వినియోగించుకొని ఆపద సమయంలో రక్షణపొందాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజంలో గౌరవస్థానంలో ఉండాలన్నారు. మాదకద్రవ్యాలు, గంజాయి వినియోగంవిక్రయం రవాణా పెను ప్రమాదాలకు దారితీస్తుందని, వాటిపై కలిగే అనర్థాలను వివరించారు. అందుకు యువత, తల్లిదండ్రుల సహకారంతోపోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిధిగా హాజరైన మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ్అమిత్ గోల్స్ సెట్టింగ్ అండ్ అచీవ్మెంట్‌అనే కౌశల్‌పై ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ ఎంచుకున్న విషయాలపై పూర్తి అవగాహనతో నిర్దేశిత లక్ష్యాలను నిర్ధారించుకొని ప్రణాళికబద్దంగాఇష్టంగా చదివితే ఏదైనా సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎండి మహిమూద్‌అలీ, మిర్యాలగూడ ఒన్ టూటౌన్ సిఐలు నాగార్జున, కరుణాకర్, షీటీమ్ ఎఎస్ఐ తబిత, కళాశాల డైరెక్టర్ షహాలాబూతుల్, వైస్ ప్రిన్సిపల్‌వాణి, భారతి, పూజ, కరుణాకర్, మహేష్, చావున్, విభాతిపతులు, అధ్యాపకులు రాయుడు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

# చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు

-అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పరిమి రజిని

వేములపల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త)



బాలింతలకు, గర్భిణీలకు చిరుదాన్యాలు ఎంతో మేలు చేస్తాయని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పరిమి రజిని అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోఅంగన్‌వాడీ-2 సెంటర్లో పోషణ మాసోత్సవాల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలకు, గర్భిణీలకు చిరుదాన్యాలను ప్రదర్శించి వారికి అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లల తల్లులు, గర్భిణీలు తీసుకునే ఆహారంలో చిరుదాన్యాలతో పాలు, గుడ్లు, పాలు, ఆకుకూరలు, పప్పులు తీసుకున్నట్లయితే పుట్టబోయే పిల్లలు, పాలు తాగే చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ శైలజ, కవిత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వ మెనూ పాటించాలి

..డిఈవో భిక్షపతి

త్రిపురారం,10సెప్టెంబర్,(ప్రభాతవార్త):

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. మండలంలోని కంపసాగర్ ఆదర్శ పాఠశాల , కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం రుచిగా,శుచి శుభ్రంగా ఉండేలా చూడటంతోపాటు విద్యార్థుల హాజరు శాతం పెంచేలా చూడాలన్నారు. పాఠశాలకు రాని విద్యర్థుల తల్లిదండ్రులను ఫోన్‌లో సంప్రదించి పాఠశాలకు వచ్చేలా చూడటంతోపాటు ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరించి విద్యా ప్రమాణాలను మెరుగు పరచాలన్నారు. పాఠశాల ఆవరణలో పర్యావరణంతో పాటు పారిశుధ్యం చక్కగా ఉండేలా చూడాలన్నారు.డిఈవో వెంట పాఠశాల ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల , ప్రత్యేక అధికారిని విజయలక్ష్మి,తదితరులు ఉన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

నూతనకల్,10సెప్టెంబర్,(ప్రభాతవార్త):



చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను మండల కేంద్రానికి చెందిన గ్రామ రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు వీరమల్ల శీను,ఉపాధ్యక్షులు వీరమల్ల హుస్సేన్, ప్రధాన కార్యదర్శి నెల్లుట్ల మహేష్, మైలారపు ఉప్పలయ్య, వీరమల్ల వెంకన్న,యాదగిరి, వెంకన్న, వెంకటేష్,వంశి,లింగయ్య,రాము,వెంకటేష్, కోటేష్,తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

నూతనకల్,10సెప్టెంబర్,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని దిర్శనపల్లి 33కెవి విద్యుత్ ఉప కేంద్రం పరిధిలోని ముకుందాపురం గ్రామానికి ఏర్పాటు చేసే కొత్త లైన్ నిర్మాణంలో భాగంగా నేడు ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 1 వరకు ఎర్రపహాడ్, మిర్యాల గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ వినయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని వారు కోరారు..

# రైతుల సమస్యల పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

అడ్డగూడూరు ప్రభాతవార్త:



రైతుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెసన ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. మంగళవారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టి మోటార్ సైకిల్ యాత్రను మండల కేంద్రంలో ఆయన ప్రారంభించారు. బునాదిగాని కాలువను పూర్తి రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. బునాది గాని కాలువను ప్రభుత్వాలు ఎన్నికల ప్రచారం కొరకు వాడుకున్నారు. తప్ప కాలువ పూర్తి చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. బునాది గాని కాలువను పూర్తి చేయకపోతే ఎమ్మెల్యేల కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొండమడుగు నరసింహ, బుర్రు అనిల్ కుమార్, మాటూరి బాలరాజ్, బొల్లు యాదగిరి, వల్లభట్ల శ్రీనివాసరావు, మల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నూతనకల్,10సెప్టెంబర్,(ప్రభాతవార్త):



అనారోగ్యంతో బాధపడుతున్న మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన లింగాల నిశ్చిత,గుర్రాల విజయలకు తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ సిఎం సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నిశ్చిత ,విజయలు అనారోగ్య పరిస్థితులతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ఎమ్మెల్యే సామేల్‌ను సంప్రదించడంతో వారి ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి సిఎం సహాయనిధికింద నిశ్చితకు 2 లక్షల 25వేలు,విజయకు ఒక లక్ష రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించి చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. విషయం తెలియగానే స్పందించి తమ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించినందుకు ఎమ్మెల్యేకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య, నాయకులు లింగాల వెంకన్న, గుర్రాల సత్తిరెడ్డి,లింగాల రవి,తదితరులు పాల్గొన్నారు.

# ఫీవర్ సర్వే పూర్తి చేయాలి

డిఎంహెచ్‌ఓ

మిర్యాలగూడ, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త)

మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి సర్కిల్ పరిధిలోని ఫీవర్ సర్వే పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలంఅలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రోగులకు అందుతున్న సౌకర్యాలు అడిగి తెలుసుకొని మాట్లాడారు. ఫీవర్ సర్వేతో పాటు ఇతర అంటువ్యాధులగురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీడిఎంహెచ్ఓ డాక్టర్ గీతావాణి, డాక్టర్ మోయిద్,సిహెచ్ఓ మోతీలాల్,హెచ్ఈఓలు ప్రభాకర్, వాసుదేవారెడ్డి, సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జేఏసి సమావేశానికి 541 మద్దతు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త)

ఈనెల 11న హైద్రాబాద్‌లో నిర్వహిస్తున్న స్టేట్ జేఏసి సమావేశానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు 541 బహుజన విద్యుత్ ఆర్టిజన్ సంఘం ప్రతినిధులు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో చింత ఎల్లయ్య, ఆనంద్, రవీందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, శరత్, మధుబాబు, కృష్ణ, చంద్రయ్య, కరీం, సంతోష్, రాము, నర్సింహా, మాధవరెడ్డి, నర్సిరెడ్డి, సైదులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# వివాదాస్పద మురికి కాలువ సమస్యపై విచారణ

పెన్‌పహాడ్,10సెప్టెంబర్,ప్రభాతవార్త:



మండలంలోని నాగులపాటిఅన్నారం గ్రామ పంచాయతీ 9వ వార్డులో ఉన్న మురికి కాలువ నీరు సాఫీగా కిందికి మూసీల్లోకి వెళ్లే వాగు వెళ్లకుండా కొంతమంది వ్యక్తులు తమ పోలాల్లోకి మురికి కాలువ నీరు వస్తుందనే సాకుతో కాలువకు అడ్డంగా కట్టవేయడంతో ఆ నీరు వార్డులో గల ఇండ్లలోకి వెళ్లాయి.నీరంతా వీధిలో నిలిచి ఉండటంతో ప్రజలు వాహనదారుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది.డ్రైనేజీ నీళ్ల ఆగిపోవడంతో నిల్వ ఉన్న నీటిలో, ఇళ్లలోకి వెల్లిన నీటిలో విపరీతంగా దోమలు, క్రిమికీటకాలు చేరి దుర్వాసన రావడంతో ఆ వార్డులోని ప్రతి కుటుంబం జ్వరాలతో మంచానపడ్డారు. ఈ తతంగం అంతా గత ఆరు నెలలుగా కొనసాగుతుందని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు మంగళవారం సంఘటన స్థలానికి ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు, తహసీల్దార్ ధరావత్ లాలు, ఎంపివో సంజీవయ్యలు గ్రామానికి విచ్చేసి పరిశీలించారు.మురికినీటిని అడ్డుకున్నవారితో మాట్లాడుతూ గ్రామస్తులు చెప్పిన ప్రకారం గత 50 సంవత్సరాలుగా ఇదే కాలువనుంచి మురికి నీరు వాగులోకి వెళుతుందని, చెప్పడంతో ,గతంలో ఉన్నట్లుగానే ఈ మురికి యదావిధిగా వాగులోకి వెళ్లువిదంగా చూడాలన్నారుఎవరూ అడ్డు పడడానికి వీలు లేదన్నారు.అడ్డుపడేవారిపై చర్యలు తీసుకుంటామన్నారు.మురికి కాల్వ వివాదం ఏమైనా ఉన్నట్లయితే గ్రామ పంచాయతీ ఎన్నికలు అయిన తరువాత గ్రామస్తులందరూ కూర్చొని సమస్య సామరస్యంగా పరిష్కరించుకుకోవాలని వారు కోరారు. అధికారులు చెప్పినట్లు వింటామని,మురికి కాలువనీరు అడ్డుకున్నవారు ఒప్పుకోవడంతో అధికారులు వెనుతిరిగి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మకంటి కృష్ణయ్య,గ్రామపంచాయతీ సిబ్బంది , ఫీల్డ్ అసిస్టెంట్ పిట్టల వెంకన్న, వివిద పార్టీల నాయకులు మేకపోతుల మట్టయ్య,బొలిశెట్టి పిచ్చయ్య, భిక్షమయ్య, లింగయ్య,బాదే శ్రీనివాస్,దేవులపల్లి లక్ష్మినారాయణ,నకరికంటి లచ్చయ్య,పిట్టల ముత్తయ్య, సోమయ్య,చిట్యాల సతీష్,సైదులు,చెరువుపల్లి సాయి ,తదితరులు పాల్గొన్నారు.

## ఏఐజిడిఎస్‌యు డివిజన్ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

పెన్‌పహాడ్,10సెప్టెంబర్,ప్రభాతవార్త:



సూర్యాపేట డివిజన్ గ్రామీణ తపాల ఉద్యోగుల యూనియన్ ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్(ఏఐజిడిఎస్‌యు) డివిజన్ అధ్యక్షుడిగా పెన్‌పహాడ్ మండలం లింగాల గ్రామంలో అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న చలిగంటి పుల్లయ్యను, కార్యదర్శిగా నకిరేకల్ మండలం నోముల గ్రామంలో అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గాదగోని నాగరాజును గత ఆదివారం సూర్యాపేటలో నిర్వహించిన ఏఐజిడిఎస్‌యు డివిజన్ 5వ ద్వైవార్షిక మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికను ఏఐజిడిఎస్‌యు సర్కిల్ సెక్రటరీ బండి జయరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించి ప్రకటించారు.ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన గ్రామీణ తపాల ఉద్యోగులు వీరి ఎన్నికపట్ల హర్షం వ్యక్తం చేశారు.సమావేశానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన సూర్యాపేట పోస్టల్ డివిజన్ సూపరిండెంట్‌వడ్లమూడి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులను అభినందించారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలపట్ల వారికి అందుబాటులో ఉండి నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు.తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.అదేవిదంగా కోశాధికారిగా ఆగ మోత్కూర్ గ్రామంలో గ్రామంలో అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.కరుణాకర్‌ను ,మరికొందరిని డివిజన్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## మర్రిపెల్లి వెంకయ్య సంతాప సభను జయప్రదం చేయండి

### ..నెమ్మాది వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్,10సెప్టెంబర్,ప్రభాతవార్త:

సిపిఎం సీనియర్ నాయకులు మర్రిపెల్లి వెంకయ్య సంతాప సభ ఈ నెల 14న చీదెళ్ల గ్రామంలో నిర్వహిస్తున్నామని,ఈ సభను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో నిర్వహించిన పార్టీ గ్రామ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చీదెళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన వెంకయ్య నీతి నిజాయతీతో పలువురికి ఆదర్శంగా నిలిచాడన్నారు.ఎన్ని ఇబ్బందులు వచ్చిన కడదాక పార్టీకోసం ప్రజల కోసం పని చేసిన మహానాయకుడు అని ,గ్రామంలో పార్టీని అగ్రస్థానంలో నిలబెట్టడంలో వెంకయ్య కృషి మరువలేదన్నారు.ఈ నెల 14న చీదెళ్ల గ్రామంలో జరిగే మర్రిపెల్లి వెంకయ్య సంతాపసభకు ముఖ్య అతిథులుగా సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు,రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,మల్లు లక్ష్మి,జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి హాజరవుతున్నారని అన్నారు.మండల వ్యాప్తంగా ఉన్న సిపిఎం పార్టీ కార్యకర్తలు,సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని సంతాప సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, జిల్లా కమిటి సభ్యులు పులుసు సత్యం,ధనియాకుల శ్రీకాంత్,వీరబోయిన రవి,సిపిఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ,నాయకులు వల్లపు దాసు సాయికుమార్,జంపాల స్వరాజ్యం,వినోద్ నాయక్,మండల కమిటి సభ్యులు మడ్డి అంజిబాబు,సిపిఎం గ్రామ కార్యదర్శి బొమ్మిరెడ్డి గోపిరెడ్డి,మాజి సర్పంచ్ గుర్రం గోపాల్‌రెడ్డి,నాయకులు కొండమీది రాములు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆర్యవేశ్య మహాసభ గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతం చేయండి

ప్రభాతవార్త, సూర్యాపేట:



ప్రపంచ ఆర్యవేశ్య మహాసభ ఆధ్వర్యంలో ఈ నెల 15న దుబాయి లోని ఆబుదాబిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే గ్లోబల్ కన్వెన్షన్ సమ్మిట్‌ను జయప్రదం చేయాలని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ కన్వెన్షన్ సమ్మిట్ మీడియా చైర్మన్, కోర్ కమిటీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, ప్రఖ్యాత చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కౌటికె విఠల్ అన్నారు. అంతర్జాతీయంగా జరుగుతున్న ఈ సదస్సు ఎంతో ప్రతిష్టాత్మకమైనది అని ఇందులో అంతర్జాతీయ వ్యాపార సదస్సుతోపాటు, మంత్రముగ్దం చేసే సాంస్కృతిక కార్యక్రమాలు యువతకు ఉద్యోగ అవకాశాలు, వార్తలేఖ ఆవిష్కరిణ, యువజన కార్యక్రమాలు, ప్రతిష్టాత్మక అవార్డులు, స్టార్ట్ ఆప్ అవకాశాలు, పోటీ ప్రపంచంలో నూతన వ్యాపార అవకాశాలతోపాటు వివిధ ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పాల్గొన్న వారికి లక్కీ డ్రాలో విలువైన బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ గ్లోబల్ కన్వెన్షన్‌కు ప్రపంచ నలుమూలల నుండి ప్రముఖులు, వీఐపీలు, వివిధ రంగాల్లో రాణిస్తున్న వ్యాపార ప్రతినిదులు ఈ సమ్మిట్‌లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఎంతో అనుభవం గల శ్రేయస్ మీడియా ద్వారా ఈ ఈవెంట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అబుదాబిలో జరిగే ఈ గ్లోబల్ కన్వెన్షన్‌కు అందరిని మనస్పూర్తిగా స్వాగతిస్తున్నామని, మీరు సన్నధమయ్యేటప్పుడు విమాన టికెట్లు, వీసా, స్థానిక కరెన్సీ, మెడికల్ కిట్టు, పాస్పోర్టు వాం యూనిఫారం, ప్రయాణ సామాగ్రితో సన్నద్దం కావాలని తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ సమ్మిట్‌ను ఆర్యవైశ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# సూర్యాపేట వార్త

## అనుమతిలేని డిజె నిర్వాహకుల బైండోవర్

పెన్‌పహాడ్,10సెప్టెంబర్,ప్రభాతవార్త:



పోలీస్ శాఖ ఉత్తర్వులను ఉల్లంఘించిన డిజె నిర్వాహకులను బైండోవర్ చేశారు. మండల పరిధిలోని అనంతారం,అనాజిపురం,అన్నారం బ్రిడ్జి గ్రామాలకు చెందిన పోలీసుల అనుమతి లేని డిజె నిర్వాహకులు మేకపోతుల శ్రవణ్,రఘు,అన్వర్‌పాషాలను సూర్యాపేట రూరల్ సిఐ సురేందర్‌రెడ్డి ఉత్తర్వుల మేరకు పోలీస్ శాఖ ఉత్తర్వులను ఉల్లంఘించినందుక ఎస్‌ఐ రాములు ,ఇన్చార్జ్ తహసీల్దార్ లాలు నాయక్ ముందు బైండోవర్ చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాలవద్ద డిజెలు పెట్టవద్దని ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ మండపాలవద్ద డిజెలు పెడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబల్ మురళీధర్‌రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక చేయూత

ప్రభాతవార్త, సూర్యాపేట:



సూర్యాపేట జిల్లా ఆర్మ్‌డ్ విభాగం నందు పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాములు ఇటీవల రోడ్డు ప్రమాదం నందు ఆకాలంగా మరణించడం జరిగినది. దివంగత పోలీసు సిబ్బంది కుటుంబాల అవసరాలు తీర్చడంలో భాగంగా పోలీసు చేయూత పథకం ద్వారా ఇతని కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల చెక్కును ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఈ రోజు మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. చేయూత పథకం సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం నందు ఎవో మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, ఆర్‌ఎస్‌ఐ సాయిరాం, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పంటలు పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

అడ్డగూడూరు ప్రభాతవార్త:

మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ వరి, పత్తి పంటలను పరిశీలించారు. వర్షాలకు పంట పొలాలకు నష్టం జరగకుండా రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ పద్మావతి, ఎమ్మార్వో శేషగిరిరావు, ఏవో పాండురంగ చారి, ఏఈఓ నవనీత, ఆర్ఐ ఉపేందర్ పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

భువనగిరి ప్రభాతవార్త:

వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీ.బెన్షాలోమ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యశోద, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా ట్రెజరీ అధికారి సంపూర్ణ, ఎస్‌సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన



అధికారి జగన్మోహన్ ప్రసాద్, జిల్లా ఉద్యోగుల జెఏసీ అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి, రజక సంఘం సభ్యులు రత్నపురం పద్మ, జూపల్లి నగేష్, శివకుమార్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి వార్త

## చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



ఆలేరు ప్రభాతవార్త:

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని మంగళవారం రోజున స్థానిక జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణ ముందున్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కౌన్సిలర్ బేతి రాములు, ఆడెపు బాలస్వామి, మొరిగాడి వెంకటేష్, జెల్లి నర్సింహులు, పత్తి వెంకటేష్, పాశికంటి శ్రీనివాస్, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన యోధురాలు ఐలమ్మ

### -సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు

గుండాల ప్రభాతవార్త:

మెరిసే విప్లవ ధ్రువతార, దొరల పెత్తనాన్ని ఎదురించిన ధీశాలి, రజాకార్లను తరిమికొట్టి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత చాకలి ఐలమ్మ అని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. మంగళవారం గుండాల గ్రంథాలయ ఆవరణలో వీరనారి చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాయుధ పోరాటానికి ఆమె భూ సమస్యే వేదికై తొలి భూపోరాటానికి నాంది పలికిందని అన్నారు. దొరలు ఆక్రమించిన భూమిపై ప్రతిఘటించి విజయం సాధించిందన్నారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచింది. అందుకే ఆమె చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయాలంటే



పాఠ్యపుస్తకాల్లో ముద్రించి భవిష్యత్ తరాలకు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కొడవర్తి భాస్కర్, శ్రీను, రాష్ట్ర రాము, శ్రీరాముల ఉప్పలయ్య, అన్నెపర్తి అంజయ్య, రవి, నల్ల నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ఎస్సైకి ఘన సన్మానం

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరుపోలీస్ స్టేషన్‌కు నూతనంగా ఎస్సై రజనీకర్ బాధ్యతలు స్వీకరించడంతో ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, అంకిరెడ్డి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి, మండల ఉపాధ్యక్షుడు మాసాపేట రాజు, శక్తి కేంద్రం ఇంచార్జ్ వడ్డేపల్లి కిషన్, యువ మోర్చా నాయకులు శ్యామల శ్రీకాంత్, పరశురామ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారం ద్వారానే ఆరోగ్యకర సమాజం సాధ్యం

### -సీజనల్ వ్యాధుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి: సీడీపీఓ శైలజ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

గర్భిణీలు, బాలింతలు, మహిళలు క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకొని ఆరోగ్యమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని భువనగిరి సీడీపీఓ శైలజ కోరారు. మంగళవారం పోషణ మాసోత్సవంలో భాగంగా అర్బన్-1 సెక్టార్ పరిధిలోని అర్బన్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ, బాలింతలకు పోషకాహారం అందించి ఆమె మాట్లాడారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్‌లో సీజనల్ వ్యాధుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా దోమల నివారణకు వ్యక్తిగతంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. మహిళలు బయటి ఆహార పదార్థాలు సాధ్యమైనంత వరకు వాడకపోవడం మంచిదని ఆమె సూచించారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కుశంగల ఎల్లమ్మ, కదారి ఉమాదేవి, నజియా బేగం, అంగన్వాడీ సూపర్వైజర్లు పద్మ, నిర్మల, హెల్త్ సూపర్వైజర్ సునంద, అంగన్వాడీ టీచర్లు సునీత, నాగమణి, రూప, పుష్ప, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లిమండలం ములకలపల్లి గ్రామ పరిధిలోగల విశ్వభారత్ గ్లోబల్ స్కూల్‌లో మంగళవారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై ఒక్కరోజు కర్తవ్యాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తమ తమ ప్రతిభను విద్యార్థులు చాటుకున్నారు. కలెక్టర్‌గా రోహిత్, డీఈఓగా దీక్షిత్ రెడ్డి, ఎంఈఓగా వినోద్ కుమార్, కరస్పాండెంట్‌గా చైత్రిక గౌడ్, డైరెక్టర్‌గా శ్రీనిధి, ప్రిన్సిపాల్‌గా సభ మహవీన్, విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ పాత్రలను పోషించి అందరిని అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రతిమ, ప్రిన్సిపాల్ ఆలేటి భాస్కర్, ఉపాధ్యాయురాలు సంతోషి, రాధా, రాజేశ్వరి, శైలజ, కల్పన, శిరీష, లావణ్య, జకియా, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

వలిగొండ ప్రభాతవార్త:

వలిగొండ పట్టణంలోని ఆటో డ్రైవర్లకు మంగళవారం స్థానిక ఎస్ఐ యుగేందర్ గౌడ్ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ గ్రామలకు ఆటోలను నడిపేవారు పట్టణంలోని ప్రధాన కూడలిలో సీరియల్ ప్రకారం మాత్రమే ఆటోలను నిలపాలని, ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలిపి ట్రాఫిక్ అంతరాయం కలిగించవద్దని అన్నారు. తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నారు. స్కూల్ పిల్లలను తొలుకెళ్లే ఆటోవారు పరిమితికి మించి తీసుకువెళ్లవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె చిత్రపటానికి మంగళవారం పలువురు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు శ్రీరాములు, ఉపాధ్యక్షులు వడ్డబోయిన యాదయ్య, సంఘం డైరెక్టర్లు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో పూజలు, నిమజ్జనం చేసుకోవాలి



### - సిఐ చరమందరాజు

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గణపతి దేవుడి విగ్రహాల వద్ద పూజలు అలాగే నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో చేసుకొని భగవంతుని కృపకుపాత్రులు కావాలని సిఐ జి.చరమందరాజు అన్నారు. హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలోని 10వ వార్డు రెడ్డి బజార్‌నందు వినాయక ఉత్సవ కమిటి ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు, స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడుతూ గత 4 రోజులుగా పట్టణంలో పలుచోట్ల వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వాహకులు పేదలకు, భక్తులకు అన్నదానం చేయడం ఎంతో గొప్ప సేవా, భక్తి కార్యక్రమం అన్నారు. వార్డులో అందరు పార్టీలకతీతంగా ఉత్సవాల్లో పాల్గొనడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్‌దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్, మాజీ సర్పంచ్ గొట్టె వెంకటరామయ్య, కౌన్సిలర్లు అట్లూరి మంజుల, కొమ్ము శ్రీను, జక్కుల శంభయ్య, జక్కుల వీరయ్య, కస్తాల శ్రావణ్, అమరబోయిన సతీష్, గుండా ఫణి, రమణారెడ్డి, గాయత్రి భాస్కర్, చిట్యాల అమర్‌నాద్‌రెడ్డి, ముడెం గోపిరెడ్డి, ఎడ్ల విజయ్, బాచిమంచి చంద్రశేఖరశర్మ, ములకలపల్లి సీతయ్య, రామకృష్ణ, దుగ్గి బ్రహ్మం, పాలకూరి బాబు, ప్రతికంఠం భారతి, కొట్టు బాబు, చిలకరాజు లింగయ్య, వెంకటరాజు, గురువర్మ, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

## అకాల వర్షం వల్ల ఎరువులు తడిసి రూ.7 లక్షల నష్టం

### - పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*



ఇటీవల కురిసిన వర్షాల వల్ల పిఏసిఎస్‌లో నిల్వ చేసిన యూరియా, పొటాష్ ఎరువులు పూర్తిగా తడిసి కరిగిపోయి రూ.7 లక్షల వరకు నష్టం జరిగిందని పిఏసిఎస్‌చైర్మన్ జక్కుల నరేందర్ అన్నారు. మంగళవారం పిఏసిఎస్ సర్వ సభ్య సమావేశం నిర్వహించి అనంతరం జరిగిన నష్టం వివరాలను తహసిల్దార్ నాగేందర్, ఏఈ వో లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ వల్ల పిఏసిఎస్ ద్వారా రైతులకు అందజేసేందుకు నిల్వ ఉన్న ఎరువులు 2 అడు గుల మేర నీరు చేరడంతో ఆ వర్షపు నీటి వల్ల తడిసిపోయాయని ఈ విషయాన్ని రెవిన్యూ, వ్యవసాయాధికారుల ద్వారా ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కంచర్ల మధుసూదన్‌రెడ్డి, సభ్యులు దేవరం మల్లీశ్వరి, జక్కుల మల్లమ్మ, కటారు శ్రీనివాస్, గోసుల శ్రీను, దుగ్గి బ్రహ్మం, మీసాల శ్యాంసుందర్, కందుల పద్మ, పిఏసిఎస్ సెక్రటరీ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంచనాల కమిటి చైర్ పర్సన్‌గా పద్మావతిరెడ్డి నియామకం పట్ల హర్షం

### - సన్మానించి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటి చైర్మన్‌గా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డిని నియమించడం పట్ల హుజూర్‌నగర్ పట్టణ కాంగ్రెస్ నాయకులుహర్షం వ్యక్తం చేస్తూ హుజూర్‌నగర్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నివాసంలో ఉత్తమ్ పద్మావతిరెడ్డిని శాలువాలు, పూలబొకేలతో అభినందనలు తెలిపి సన్మానించారు. భవిష్యత్‌లో ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని ఆమెను కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్ పాషా, నాయకులు ఎం.ఎ.మజీద్, సమ్మెట సుబ్బరాజు, పాశం రామరాజు, జంజిరాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే సాయుధ పోరాట ఉత్సవాలు జయప్రదం చేయాలి

*హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా కేంద్రంలో నేటి నుంచి 13 వరకు జరిగే సిపిఐ పార్టీ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని వేపలసింగారంలో వారోత్సవాల కరపత్రాన్ని అమరుడు కామళ్ల జాన్ స్థూపం వద్ద ఆవిష్కరించి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్ట్ పార్టీ నీడలో ఉద్యమించిన అమరుల త్యాగాలు గొప్పవన్నారు. ప్రజా సమస్యల పోరులో సిపిఐ పార్టీ రాజీ లేని ఉద్యమాలు చేసిందన్నారు. అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ముడెం సీతారాంరెడ్డి, కామళ్ల జాన్, చిన దానియేల్, పెద్దారపు శంభయ్య, జానయ్య, రాములు తదితరుల అమరుల స్థూపాల నుండి జాతా మొదలై సూర్యాపేటకు చేరుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ముడెం ధనరాజ్‌రెడ్డి, శాఖ కార్యదర్శిగుజ్జుల శంభిరెడ్డి, కామళ్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## గణపతిస్వామి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

### - సిఐ రజితారెడ్డి

*మేళ్లచెరువు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*




స్థానిక పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మంగళవారం జరిగిన మండల స్థాయి గణపతి స్వామివారి ఉత్సవ కమిటీల నిర్వాహకుల సమావేశంలో సిఐ రజితారెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో గణపతిస్వామి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో క్రమశిక్షణగా, శాంతియుతంగా, ప్రశాంతంగా జరపాలని కోరారు. ఊరేగింపు కార్య క్రమాలలో డిజెలకు అనుమతి లేదని చెప్పారు. నిమజ్జన కార్యక్రమాలు మట్టపల్లిలో గానీ, బుగ్గమాదారంలో గానీ జరుపుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్‌ఐ పరమేష్, తహసిల్దార్ జ్యోతి, ఎంపివో తిరునగరు గోపి, చాగంరెడ్డి శంభిరెడ్డి, కాకునూరు బాస్కర్‌రెడ్డితోపాటు అధిక సంఖ్యలో ఉత్సవ కమిటిల సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ మహిళ వీరనారి చాకలి ఐలమ్మ

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రాంతంలో భూస్వామ్య జాగీర్దార్ దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ శక్తిని చాటిన సాయుధ మహిళ వీరనారి చాకలి ఐలమ్మ అని బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, మహిళ విభాగం నాయకురాలు గూడెపు దీపలు అన్నారు. నాడు తెలంగాణలో రజాకార్లకు, దొరలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలను చైతన్యం చేసి పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఉద్యమం చరిత్రలో ఒక గొప్ప విషయంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు జనిగెల శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ త్రివేణి, మేకల వెంకటేశ్వర్లు, కొట్టు శేఖర్, కర్నె కృష్ణ, వెంకటేశ్వర్లు, శెట్టి శ్రీనివాస్, లింగారావు, భీమిశెట్టి రవి, తండు శ్రీనివాస్, నాగయ్య, బత్తిని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జీవన విధానంలో భక్తి భావం భాగంగా మారాలి

### - ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*



మనుషుల జీవన విధానంలో భక్తిభావం ఒక భాగంగా మారాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 3వ వార్డులో గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవం, అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరు ఐక్యంగాఉండి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గణపతి దేవుని ఆశీస్సులు ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి నిర్వహించగా మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసి ముడెం గోపిరెడ్డి, కౌన్సిలర్లు అట్లూరి మంజుల హరిబాబు, జక్కుల వీరయ్య, అమరబోయిన సతీష్, గాయత్రి భాస్కర్, తేజావత్ రాజానాయక్, శ్రావణ్‌కుమార్, కొమ్ము శ్రీను, ఒరుగంటి నాగేశ్వరరావు, వేముల వరలక్ష్మి నాగరాజు, కుంట ఉపేంద్ర సైదులు, గంగరాజు, త్రివేణి వెంకటేష్, పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్, ఎడ్ల విజయ్, తేజావత్ రవినాయక్, వల్లపుదాసు కృష్ణ, పుల్లయ్య, కృష్ణ, దేవరం అనిత, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్, సక్రునాయక్, కోతి లింగారెడ్డి, సురేష్‌నాయక్, గంజి శివ, సులువ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ

### శాసన సభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి

*నాగార్జునసాగర్ 10 ప్రభాతవార్త*

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని దోపిడి నుంచి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకోని నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ పక్కన చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ బహుజన చైతన్యానికి మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపల్ చైర్మెన్ అన్నపూర్ణ, వైస్ చైర్మెన్ ఆదాసు నాగరాణి విక్రమ్, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మద్దుకూరి రాంబాబు, రజక సంఘం అధ్యక్షుడు ఋషిరాజుల కృష్ణయ్య, కాటుమంద బిన్ని, తుమ్మలపల్లి రంగారెడ్డి, మోహన్



నాయక్, రమేష్, చంద్రమౌళి నాయక్, కొండలు, కృష్ణ, విజయ, వార్డెన్ శ్రీను, ప్రెస్ శీను, జంగయ్య, యాదమ్మ, బాలమ్మ, రాము, భాస్కర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*పెద్దవూర, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*



పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పబ్బు గిరి అనా న్నరు. మంగళవారం మండల కేంద్రంలోని చౌరస్తా కాలనీలో సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ఆదేశానుసారం మాజీ జడ్పీటీసీ కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి సారథ్యంలో బాధితులకు ఇంటికి వెళ్లి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలను ఆదుకోవడంలో ప్రభుత్వం ఎన్నో సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేవిధంగా కృషి చేస్తుందనా న్నరు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు కిలారి మురళి యాదవ్, నాయకులు కర్నాటి పద్మారెడ్డి, కర్నాటి మధుసూదన్‌రెడ్డి, కోట లక్ష్మయ్య, పాకాల అంజయ్య, కోట అంజయ్య, చిలుకల ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రా ద్వారా విఘ్నేశ్వరుని లడ్డు ప్రసాదం

*పెద్దవూర, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*



మండలంలోని పులిచర్ల గ్రామంలో స్టేజీ దగ్గర ఉన్న పీర్లకొట్టం దగ్గర విఘ్నేశ్వరుని డ్రా ద్వారా లడ్డు దక్కించుకోవాలని గణేష్ ఉత్సవ సమితి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కూపన్ల ద్వారా ఒక కూపన్ రూ.50లు చెల్లించి 9వ రోజు వరకు వచ్చిన కూపన్లలో డ్రా సిస్టం ద్వారా ఎంపిక చేయబడుతుందని ఉత్సవ కమిటి తెలిపారు. గ్రామంలో ఎవరైనా సరే ఈ భగవంతుని లడ్డు దక్కించుకోవాలనుకునే వారు రూ.50చెల్లించి, కూపన్ రశీదు పొందాలని తెలిపారు. డ్రా తీసే సమయం, తేదీ కూపను దారులకు సమాచారం ఇవ్వబడుతుందని తెలిపారు.

# కమ్యూనిస్టులే తెలంగాణ సాయుధ పోరాట వారసులు

### - సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఎం కొండమల్లేపల్లి పాతబజార్ సీపీఎం 2వశాఖ మహాసభల సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుల కంబాలపల్లి ఆనంద్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరణ చేస్తూ ముస్లిం రాజుకు హిందువులకు జరిగిన పోరాటం అంటూ విమోచనం దినం అని అంటున్నారు. ఇది ముమ్మాటికి పచ్చి అబద్ధం అన్నారు. నిజంగా మీరు తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న కమ్యూనిస్టులు వాళ్ల సమాధులు వాళ్ల స్తూపాలు ఏగ్రామానికి వెళ్లిన బహిరంగంగా కనిపిస్తాయి కానీ ఈరోజు చరిత్రను వక్రీకరణ చేస్తూ తెలంగాణ రా ష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి అబద్దాలు ఆడటం తగదు అని హితవు పలికారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఉత్సవాలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ శాఖ మహాసభలో అనంతరం



నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. శాఖ కార్యదర్శిగా మోగిళ్ల శ్రీనివాస్, కమిటీ సభ్యులు జి.రమాదేవి, జి.శంకర్, ఎస్.తిరుపతమ్మ, జాగటి చెన్నమ్మ, సుజాత, రాంబాబు, లక్ష్మి ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో పాల్గొన్న నాయకులు చింతపల్లి మండల కార్యదర్శి పుడుగుండ్ల రాములు, కమిటీ సభ్యులు వెంకటయ్య పాల్గొన్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

*కొండమల్లేపల్లి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:*

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా రజకసంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక, చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రజక సంఘం నాయకులు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ అని, తొలి తెలంగాణ ఉద్యమంలో చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కైసర్ ఖాన్, అందుగుల వెంకటేష్, రజక సహకార సంఘం అధ్యక్షులు భూతరాజు సైదులు, రజక సంఘం నాయకులు భూతరాజు యాదయ్య, లింగం శ్రీను, ఆంజనేయులు, యాదయ య్య, నాగరాజు, అంజన్‌కుమార్, వట్టికోటి సాయమ్మ, కమ్మంపాటి రమణమ మ్మ, భూతరాజు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి వార్త

## వినాయక చవితి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

*నాగార్జునసాగర్ 10 ప్రభాతవార్త*



నాగార్జునసాగర్ సమ్మక్క సారక్క పుష్కర ఘాట్ వద్ద వినాయక నిమజ్జనానికి నూతనంగా ఏర్పాటు చేసిన స్థలాన్ని నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి పరిశీలించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్ బీసన్న నిమజ్జన ఏర్పాట్లకు తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే జైవీర్ రెడ్డికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంపత్‌గౌడ్, పెద్దవూర ఎస్ఐ వీరబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, కౌన్సిల్ ఈర్ల రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి, పగడాల నాగరాజు, షేక్ కాసీం, స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణనాథున్ని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే

*తిరుమలగిరి 10 ప్రభాతవార్త*



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తిరుమలగిరి మున్సి పాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్, ఆదర్శనగర్, క్రాస్ రోడ్డు సమీపంలోని పలు గణేష్ మండపాలను తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ గణనాథులను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆ విఘ్నేశ్వరుడు నియోజకవర్గ ప్రజలందరికి సుఖ సంతోషాలు, సౌభాగ్యాలు ప్రసాదించాలని ఆయన విఘ్నేశ్వరుడిని కోరుకున్నాడు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రఘుందన్‌రెడ్డి, నరోత్తంరెడ్డి, కో ఆప్షన్ మెంబరర్ బత్తుల శ్రీధర్, యాకుబ్, తెడ్డు భాస్కర్, అడ్డబొట్టు చారి, చింతలకుంట తండా, మర్రికుంట తండా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, వినాయకుని మండపాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రయ్ ఆకృతి సంస్థ ఆధ్వర్యంలో వినికిడి పరికరాలు, ఎల్ఈడీ టీవీ పంపిణీ

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

హైదరాబాద్‌కు చెందిన ఆశ్రయ్ ఆకృతి ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ వారు స్థానిక సోలిడార్ తెలంగాణ బదిరుల ఆశ్రమ పాఠశాలలో 20మంది చెవిటి విద్యార్థులకు వినికిడి పరికరాలను మంగళవారం అందజేశారు. ఈ పాఠశాలకు 65ఇంచుల సోనీ ల్ఈడీ టీవీని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ ఆకృతి సంస్థ నిర్వాహకులు డీపీకే బాబు ఆర్థిక సహాయంతో ఏడు రాష్ట్రాలలో గల 150మూగ, చెవిటి పాఠశాలలను ఎంచుకొని వారికి కావలసిన పరికరాలు సామాగ్రిని సమకూరుస త్నున్నామన్నారు. ఈ సందర్భంగా సోలిడార్ తెలంగాణ బదిరుల ఆశ్రమ పాఠశాల నిర్వహకులు భాస్కర్ మాట్టాడుతూ మా పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు వినికిడి పరికరాలు, టీవీ అందజేయడం అభినందనీయ మన్నారు. ఈ సంర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అబ్దుల్ రహీం, జయంత్, ఏరుకొండ రాము, పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, వినోద్, సైదానాయక్, విక్టోరియా రాణి, కవిత, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారులనే అడ్డాలుగా ఎంచుకుంటున్న వ్యాపారస్తులు

-యదేచ్ఛగా కొనసాగుతున్న అనధికారిక సిట్టింగ్ కేంద్రాలు

-జిల్లా కేంద్రంలోనే జోరుగా కల్తీ మద్య విక్రయాలు

-పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్టుషాపులు

భువనగిరి ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లాలో మద్యం ఏరులై పారుతోంది. అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా గల్లీకో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తూ అందినకాడికి దండుకుంటోంది. నివాస గృహాలు, చిన్న చిన్న కిరాణా షాపుల్లోనూ కావలసినంత మద్యం దొరుకుతోంది. వైన్, బార్ షాపుల్లో సమయం ప్రకారం మద్యం లభ్యమవుతుండగా బెల్టు షాపుల్లో 24 గంటలు అందుబాటులో ఉంటోంది. జిల్లాలో మద్యం ఏరులై పారుతోంది. అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా గల్లీకో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తూ అందినకాడికి దండుకుంటోంది. అనుమతులు లేవు... అడిగేవారు అంతకంటే లేకపోవడంతో దాబాలు, హోటళ్లలో మద్యం సిట్టింగ్‌లు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. కాసులకు సంబంధిత అధికారులు కళ్లు మూసుకుంటుండడంతో జిల్లాలో జాతీయ రహదారి పొడవునా, గ్రామీణ ప్రాంతాలలో అక్రమ మద్యం సిట్టింగులతో మద్యం ఏరులై పారుతుంది. జాతీయ రహదారి పొడవుగా భోజనశాలల్లో కూడా మద్యం అందుబాటులో ఉంటుంది. ఇష్టానుసారంగా అక్రమ మద్యం సిట్టింగులు వెలుస్తున్నా సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడం లేదని అపోహాలు ఉన్నాయి. నివాస గృహాలు, చిన్న చిన్న కిరాణా షాపుల్లోనూ కావలసినంత మద్యం దొరుకుతోంది. వైన్, బార్ షాపుల్లో సమయం ప్రకారం మద్యం లభిస్తుండగా బెల్ట్ షాప్‌లో మాత్రం 24 గంటలు అందుబాటులో ఉంటుంది. ఎప్పుడంటే అప్పుడు... ఏ బ్రాండ్ అంటే ఆ బ్రాండ్ వైన్ షాపుల మాదిరి ఇళ్లలోనే లభ్యం అవుతోంది. కిలోమీటర్ల మేర దూరంలోని వైన్ షాపులకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఐదో, పదో ఎక్కువిస్తే ఇంటి పక్కనే మద్యం దొరుకుతోంది.

వైన్ షాపులకు అనుబంధంగా మద్యం విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో వైన్ షాపుల నిర్వాహకులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో వైన్ షాపు పరిధిలో కనీసం 100 చొప్పున బెల్టు షాపులు అనుబంధంగా పని చేస్తున్నాయి. తమ టార్గెట్‌లు చేరుకొనేందుకు బెల్టు షాపులను ఏర్పాటు చేయిస్తూ, అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించేలా వైన్ షాపుల నిర్వాహకులే ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వైన్ షాపుల నుంచి ఎమ్మార్పీ ధరలకు కొనుగోలు చేస్తున్న బెల్ట్ షాపుల నిర్వాహకులు ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.20 అదనంగా వసూలు చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి.

జిల్లాలోని కొన్ని బార్‌లో మద్యం కల్తీ జరుగుతోందనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఖరీదైన మద్యంలో తక్కువ ధర గల మద్యం కలిపి సరఫరా చేసేస్తున్నారని మందుబాబులు లబోదిబోమంటున్నారు. ఇదంతా అనుమతి పొందిన బార్ల తరహాలోనే అనధికారింగా నిర్వహిస్తున్న డాబాల్లోనే యదేచ్ఛగా కొనసాగుతుందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీనిపై అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ, దాడులు చేయడం లేదని మందుబాబులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పరిమితమైన బ్రాండ్‌లు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. ప్రీమియం బ్రాండ్‌లు కావాలంటే ఎవరైనా బార్‌లను ఆశ్రయించాల్సిందే. దీనికితోడు బార్‌లో కూర్చొని మద్యం సేవిస్తే స్నేహితులతో పిచ్చాపాటిగా కబుర్లు చెప్పుకోవడంతోపాటు ప్రశాంత వాతావరణం ఉంటుందని భావిస్తుంటారు. దీంతో రాత్రి ఏడు గంటల నుంచి పది గంటల వరకు బార్‌లన్ని మందుబాబులతో కిటకిటలాడుతుంటాయి.

### -రద్దీ వేళల్లో చేతివాటం

కొన్ని బార్‌ల నిర్వాహకులు, సిబ్బంది రద్దీ సమయాన్ని అవకాశంగా తీసుకుని మోసాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలున్నాయి. ఈ సమయంలో బార్‌లో ఖరీదైన మద్యం ఆర్డర్ చేసేవారికి కొంత పరిమాణంలో తక్కువ ధర మద్యం కలిపి సరఫరా చేస్తున్నారని మందుబాబులు ఆరోపిస్తున్నారు. ఆహారంతో పాటు మద్యం సేవించడం వల్ల మందుబాబులు అంత సులభంగా కల్తీని గుర్తించేందుకు అవకాశం ఉండదని, పైగా ఎక్కడో కూర్చొని మద్యం ఆర్డర్ చేస్తే సిబ్బంది కౌంటర్ వద్దకు వెళ్లి గ్లాసుల్లో మద్యం పోసి సర్వ్ చేస్తున్నట్లు తెలుస్తుంది. దీనివల్ల మద్యం కల్తీ చేస్తే మద్యం ప్రియులు గమనించే అవకాశం ఉండదంటున్నారు. జిల్లా పరిధిలోని ఆలేరు, బీబీనగర్, యాదగిరిగుట్ట, బొమ్మలరామారం, భువనగిరి, రామన్నపేట మండలాల పరిధిలో అనుమతులు లేకుండానే లైసెన్సు కలిగిన బార్లను తలపించే తరహాలో అనధిరికా డాబాలు, సిట్టింగ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండడంతో విచ్చలవిడిగా మద్యం కల్తీ చేస్తున్నారంటూ గతకొంతకాలంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా తమకేమీ పట్టనట్లు వ్యహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కల్తీపై దృష్టిసారించి ఆకస్మిక తనిఖీలు జరిపితే మోసాలు బట్టబయలవుతాయని, కానీ ఆదిశగా దృష్టి సారించడం లేదని మందుబాబులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

### -అక్రమంగా సిట్టింగ్‌లు ఏర్పాటు

బెల్టు షాపుల్లో సిట్టింగ్ ఏర్పాట్లు చేస్తున్నా పట్టించుకొనేవారు లేరు. ఆహార పదార్థాలు తయారు చేస్తూ మందుబాబులకు అందజేస్తున్నారు. బెల్టు షాపుల మధ్య పోటీ పెరగడంతో కస్టమర్లను ఆకర్శించేందుకు ఇళ్లలోనే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. బార్ అండ్ రెస్టారెంట్ల మాదిరిగా బెల్టు షాపుల్లో చికెన్, మటన్, గుడ్లు, ఆమ్లేట్ తదితర ఆహార పదార్థాలను వండి అందజేస్తున్నారు.

### -నిద్రావస్థలో అబ్కారీశాఖ


విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్నా అబ్కారీశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అధికారుల నిర్లప్తతతో మద్యం కల్తీ కూడా జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా బెల్టు షాపుల్లో మద్యం కల్తీ విపరీతంగా జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి. కల్తీ మద్యం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది. అయినా అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. వైన్ షాపులు, బెల్టు షాపుల నుంచి మాముళ్లు అందుకుంటున్న అబ్కారీశాఖ అధికారులు మద్యం మత్తులో జోగుతున్నారనే బహిరంగ ప్రచారం జరుగుతోంది.

### -గుప్పుమంటున్న గుడుంబా

గుడుంబా రహిత జిల్లాగా అబ్కారీశాఖ ప్రకటించింది. అయితే గుడుంబా తయారీ, విక్రయాలు జిల్లాలో కనుమరుగు కాలేదు. ఇటీవల అక్కడక్కడ దాడులు జరిపి గుడుంబా స్థావరాలను ధ్వంసం చేయడమే దీనికి నిదర్శనం. అంతేగాకుండా గుట్టు చప్పుడు కాకుండా విక్రయానికి తరలిస్తున్న గుగుంబాను స్వాధీనం చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. అయినా అబ్కారీశాఖ అడపాదడపా దాడులు మినహా, పూర్తిస్థాయిలో అరికట్టే చర్యలు తీసుకోవడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని బెల్ట్ షాపులను అరికట్టడంతోపాటు గుడుంబా తయారు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం సాధించారు

మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఉందని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలలో ఆయన పాల్గొని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, వారి పోరాట స్ఫూర్తిని రవీంద్ర కుమార్ స్మరించు కున్నారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తి అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, బాబా, చంద్రమౌళి, పొట్టమధు, రేణుగౌడ్, ఇలియాస్ పటేల్, అఫ్రోజ్, మాడెం రాములు, బాలు, లక్ష్మణ్, జమీర్, సతీష్, లక్ష్మికాంత్, లోకేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల సర్వాంగీణ వికాసానికి ప్రీస్కూల్‌గా అంగన్‌వాడీలు



**నార్కట్‌పల్లి , సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** అపార మేధాశక్తికి పదును పెట్టి చిన్నారులలోని సృజనాత్మకతను, దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు నేటి పోటీ ప్రపంచంలో కార్పొరేట్ విద్యకు ధీటుగా గ్రామీణ విద్యార్థులు ఎదగానికి వీలుగా అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీస్కూల్‌గా రూపొందిస్తున్నారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరిత అన్నారు. మంగళవారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో వైద్యాధికారి డా॥మమతతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపార్ట్‌మెంట్ వారు అందించిన కథల పుస్తకాలను చిన్నారుల తలి ్లదండ్రులతో చదివించి చిన్నారులకు వివరించారు. అదే విధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో లభించే సేవలను గర్భిణీలకు మరియు బాలింతలకు పిల్లల తల్లులకు వివరించారు. సుఖప్రసవాలకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉన్న సదు పాయాలను వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని అందరూ స్వీకరించాలని ఆరోగ్యవంతమైన సంతానాన్ని పొందేందుకు ప్రభుత్వం ఇస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. అదే విధంగా చిరుధాన్యాల వినియోగం వల్ల కలిగే లాభాలను వివరించారు. పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చంద్రకళ, ఏఎన్ఎమ్ పద్మ, అంగన్‌వాడి టీచర్లు నిర్మల, సంధ్య, ఆశా కార్యకర్త మాధవి, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వీరనారి స్ఫూర్తితో ప్రజాఉద్యమాలు

నార్కట్‌పల్లి ; సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తికోసం పోరాడిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాఉద్యమాలను కొనసాగించాలని సిపిఐ(ఎం) నార్కట్‌పల్లి మండల కార్యదర్శి చెరుకు పెద్దులు పిలుపునిచ్చారు. మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆమె చేసిన సాహసాలను గుర్తుచేసుకుని జోహార్లు పలికారు. ఎంతో ఆత్మవిశ్వాసంతో ధైర్య సాహసాలతో వారి కుటుంబ సభ్యులు చేసిన పోరాటాన్ని వివరించారు. కార్యక్రమంలో మాజి వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, చింతపల్లి బయ్యన్న దండు రవి, కొప్పు శ్రవణ్ , ఆమనగంటి వేణు, పల్లె అశోక్, మంద ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్‌పి బలోపేతానికి కృషి చేయాలి

రాష్ట్ర అధ్యక్షుడు నరసింహమూర్తిజి

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి) బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని గ్రామీణ స్థాయిలో విహెచ్‌సి సేవలు విస్తృతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరసింహమూర్తిజి కోరారు. విహెచ్‌పి నార్కట్‌పల్లి ప్రఖండ పర్యటనలో బాగంగా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని విహెచ్‌పి జిల్లా ఉపాధ్యక్షుడు ఉయ్యాల లింగస్వామి ఇంటిని ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా లింగస్వామి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన భోజనం చేశారు. లింగస్వామి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి బాగ్యనగర్ క్షేత్ర సంఘటన మంత్రి సత్యంజి, సీనియర్ నాయకులు కోరబోయిన లింగస్వామి, బజరంగ్‌ధళ్ కార్యకర్తలు వీరమల్ల చరణ్, మధు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

చౌటుప్పల్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

తెంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసి బస్టాండ్ వద్ద గల ఆమె విగ్రహంకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఐలమ్మ విరోచిత పోరాటాన్ని ఈ సందర్భంగా ప్రస్తుతించారు. ఆమె ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, రజక సంఘం నాయకులు బాతరాజు యాదగిరి, ఢిల్లీ మాధవరెడ్డి, సామకూర యాదయ్య, మలిగె నర్సింహా, జంగయ్య, కృష్ణా, బాలక్రిష్ణ, బాతరాజు వెంటకయ్య, నర్సింగ్, కానుగు శేఖర్, సతీష్, శివకుమార్, పకీర్, జంగయ్య, అశోక్ తదితరులున్నారు.



# మత్తే ప్రపంచం..

## -గంజాయి మత్తులో యువత -యువకులు, విద్యార్థులే టార్గెట్



నల్లగొండ ప్రభాతవార్త:

యుక్త వయస్సులో విద్యార్థులు, విద్యాబుద్ధులు నేర్చుకొని, ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించాల్సిన యువత గంజాయికి అలవాటు పడి తమ బంగారు భవితను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తెస్తాడని తల్లిదండ్రులు కలలు కంటుంటే వీరు మాత్రం అందుకు విర్ధుంగా వ్యవహరిస్తున్నారు. నాడు పట్టణాలకే పరిమితమైన గంజాయి భూతం నేడు గ్రామాలకు పాకింది. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ చోరీలకు పాల్పడుతూ, ఇతరులపై దాడులు చేస్తూ ప్రమాదాలకు పాల్పడడం, ప్రేమ వ్యవహారాలు తదితర కారణాలే కాకుండా తల్లిదండ్రులను డబ్బులు అడగడం ఇవ్వకపోతే దాడులు చేస్తున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. నల్లగొడ పట్టణంతో పాటు పరిసర గ్రామాలలోని కొంత మంది యువత గంజాయి మత్తులో జోగుతున్నారు.

### యువత తమ జీవితాన్ని నాశనం చేసుకొంటుంది....

గంజాయి మాఫీయా ఇంటర్, డిగ్రీ విద్యార్థులే లక్ష్యంగా ఎంచుకొని పట్టణాలలో నిర్మానుష ప్రాంతాలు, గ్రామ శివారులో ఉన్న గుట్టలను, అడ్డంగా చేసుకొని వ్యాపారానికి దిగారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యువకులే మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు కూడ తెలుస్తుంది. ఇటీవల జిల్లా కేంద్రంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన గంజాయి మత్తులో స్నేహితులే కత్తులతో దాడికి పాల్పడడం, గంజాయి ఏ మేర విక్రయయాలు సాగుతున్నాయో అనడ ానికి నిదర్శనం. కొందరు యువ కులు మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. సిగరేట్‌లోని తంబాకును దులిపేసి దాని స్థానంలో గంజాయిని నింపుకొని దమ్ము లాగిస్తూ హుక్క తరహాలో యువకులకు అలవాటు చేసింది. మత్తుకు అలవాటు పడిపోయిన యువకులు నేరాలకు అలవాటు పడిపోతున్నారు.

మత్తులోనే....ఒకరితో ఒకకు స్నేహం చేస్తూ గంజాయి వ్యసనాన్ని అంటురోగంగా చేసుకుంటూ మత్తే ప్రపంచంగా యువత గంజాయికి బానిస అవుతుంది. బానిసలుగా మారిన యువకుల శరీరాకృతి సైతం మారిపోయి మానసిక రోగులుగా విచిత్రంగా వ్యవహరిస్తున్నారు. తొలి దశలో గుర్తించలేని తల్లిదండ్రులు ఆలస్యంగా తెలుసుకొని తమ పిల్లలకు కౌన్సిలింగ్‌లు ఇప్పిస్తూ మాములు స్థితికి తీసుకవచే ్చందుకు పడరాని పాట్లు పడుతున్నారు.

### తల్లిదండ్రులదే బాధ్యత.....

యువత పక్కదారి పడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నాయి. పిల్లల తల్లిదండ్రులు వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలి. కాలేజీలకు వెళ్లుతున్నారా లేదా ఎవరితో తిరుగుతున్నారు. ఏం చేస్తున్నారు.. అనే అంశాలపై దృష్టి సారించాలి. లేదంటే పిల్లల భవిష్యత్తు పాడైపోతుందని వైద్యులు పేర్కొంటున్నారు. పిల్లల ప్రవర్తనలో ఏ మాత్రం తేడా కనిపించినా తల్లిదండ్రులు అప్రమత్తం కావాలని సూచిస్తున్నారు.

### కఠిన చర్యలు తీసుకుంటాం: ఎస్పీ శరత్ చంద్రపవార్

గంజాయికి బానిసలు అవుతున్న యువత చెడు వ్యసనాలు పట్టకుండా తల్లిదండ్రులు చాలా అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. యువత తమ ఉజ్వల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దు. గంజాయి రవాణా చేసిన, అమ్మిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం. వీటిపై సమాచారం తెలిస్తే నెంబర్ 8712670200కు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలి. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతాం. పిల్లలు గంజాయిక్ బానిసలుగా మారినట్లయితే తల్లిదండ్రుల తమ దృష్టికి తీసుకవస్తే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మార్పు తీసుకవస్తాం. గంజాయికి అడ్డుకట్ట వేసేందుకు అవగాహన చర్యలు చేపడుతున్నాం.

# ఐఐహెచ్‌టీని పోచంపల్లిలోనే ఏర్పాటు చేయాలి

## మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, పైళ్ళ శేఖర్ రెడ్డి



భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని పోచంపల్లిలోనే ఏర్పాటు చేయాలని ఆలేరు, భువనగిరి మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, పైళ్ల శేఖర్ రెడ్డిలు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, వివరాలను వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సంపగా మంజూరైన టెక్స్టైల్ కళాశాలను రంగారెడ్డి జిల్లాకు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుందాగా వ్యవహరించాలని, గత ప్రభుత్వం చేసిన పనులను ఓర్వలేక ఇతర ప్రాంతాలకు తరలించడం సరికాదన్నారు. పోచంపల్లి హైన్లూన్ టెక్స్టైల్‌లో 26 ఎకరాల భూమి ఉండగా, రంగారెడ్డ జిల్లాలోని ముచ్చింతల కేవలం 6 ఎకరాలు మాత్రమే ఉందని తెలిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వ బృందం పోచంపల్లికి వచ్చి ఐఐహెచ్‌టీ కళాశాల ఏర్పాటుకు అనువైన స్థలంగా గుర్తించి, కళాశాలను మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. గతంలో భువనగిరి ఎంపీ, ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ప్రజలు ఎంపీగా గెలిపించారని, వారి రుణం తీర్చుకోవాలని, కళాశాలను తరలించకుండా పోచంపల్లిలో ఏర్పాటు చేసేలా చూడాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నిమ్మకు నీరెత్తన్నట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మన జిల్లాకు మంజూరైన కళాశాలను ఇతర జిల్లాకు తరలిస్తుతే నోరు మెదపడం లేదని, ఈ ప్రాంత ప్రజలు ఓటు వేసి ఎన్నుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అమరేందర్, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, ఇట్టబోయిన గోపాల్, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, కస్తూరి పాండు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీలో ప్రభుత్వం విఫలం

## మాజి ఎమ్మెల్యే భగత్ కుమార్

త్రిపురారం,10సెప్టెంబర్,ప్రభాతవార్త:

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానన్న హామీ అమలులో విఫలమైయిందని నాగార్జున సాగర్ మాజి శాసన సభ్యులు నోముల భగత్ కుమార్ అన్నారు.మంగళవారం స్థానిక రైతు వేదికలో రుణమాఫీ అమలు తీరుపై రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలులో ఆచరణ సాధ్యంకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏ గ్రామంలో పూర్తిగా రుణమాఫీ



చేయలేదని,దీనిపై రైతులు గోసపడుతున్నారన్నారు. ప్రజా పాలన పేరుతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేస్తుందని ఖరీఫ్ సీజన్ ముగిసినప్పటికీ పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామన్న ప్రభుత్వ మాటలు సన్నధాన్యానికే అని ప్రకటించడం విడ్డూరంగా ఉందని ,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు.ఆయన వెంట మాజి ఏఎంసి చైర్మన్ కామర్ల జానయ్య,మాజి సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఫాక్స్ చైర్మన్ గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, నాయకులు రాయినబోయిన వెంకన్న యాదవ్, దైద రవి తదితరులు ఉన్నారు.

### పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి : భగత్



మండలంలోని కంపసాగర్ ఆదర్శపాఠశాల ,కస్తూర్బాగాంధీ బాలికలవిద్యాలయాలలో విద్యార్ధినీలకు కనీస మౌలిక వసతులు కల్పించాలని మాజి ఎమ్మెల్యే నోముల భగత్ అన్నాం ప.మంగళవారం ఆయా విద్యాసంస్థలను ఆయన పరిశీలి ంచారు .ఈ సందర్భంగా మాట్లా డుతూ గత కొన్నేళ్లుగా అనాకొర వసతులతో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయానిన దివంగత మాజి శాసన సభ్యులు నోముల నర్సింహయ్య ప్రత్యేక చొరవతో స్థానిక రెడ్డి ల్యాబ్స్ సహకారంతో నూతనంగా నిర్మించిన భవనంలో 250మంది విద్యార్థుల సౌకర్యార్థం సరిపడా గదులు,క్రీడా ప్రాంగణం లేకపోవడంతో విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో సరైన దారి లేక విద్యార్థులు నడవలేక అవస్థలు పడుతున్నారన్నారు.ఆయన వెంకట హాలియా మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు,హాలియా మున్సిపాలిటీ మాజి వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, పార్టీ మండల అధికార ప్రతినిధి పామోజు వెంకటాచారి,మాజి సర్పంచ్ చిమట మట్టయ్య, జంగిలి శ్రీనివాస్‌యాదవ్ ,తదితరులు ఉన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

మఠంపల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



మండలంలోని పెదవీడు గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో వీర వనిత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని, ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార యక్రమంలో రజక సంఘం నాయకులు రాజా, దుగ్గి సైదులు, దుగ్గి శ్రీకాంత్, పేరంచు వీరబాబు, సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాదితులకు నాగార్జున సిమెంట్ పరిశ్రమ సాయం

మఠంపల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో సర్వం కోల్పోయిన ఆం ధ్ర ప్రదేశ్‌లోని విజయవాడ వరద బాధితులకు నాగార్జున సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్తంగా రూ.80 వేల విలువ చేసే మందులతో పాటు దుస్తులను పరిశ్రమ ప్రెసిడెంట్ ఎస్.చక్రధర్ నేతృ త్వంలో బాధితులకు అందజేశారు. ఏపి ఎయిడ్స్ క ంట్రోల్ సొసైటి చైర్మన్ జెడి మంజుల, సిపిఎం ఆదిలింగం సమక్షంలో పరిశ్రమ ప్రతినిధులు వారికి అందజేసినట్లు పరిశ్రమ సిఎంవో డాక్టర్ జె.శ్రీహరిరావు తెలిపారు. పరిశ్రమ ఆధ్వర్యంలో అనేక సేవా కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్ల గతంలో కూడా అనేక సందర్భాలలో బా ధితులకు పరిశ్రమ అండగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ సీనియర్ డిజిఎం సతీష్‌కుమార్,.మేనేజర్ దస్తగిరిరెడ్డి, పూర్ణచందర్‌రావు, రెడ్ క్రాస్ సొసైటి జిల్లా అధ్యక్షురాలు ఇరుగు కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు

మఠంపల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో బాగంగా 4వ రోజైన మంగళవారం మండలవ్యాప్తంగా గణేష్ మండపాల వద్ద పూజా కార్యక్రమాలను భక్తులు కను న్నల పండువగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య, కనకదుర్గనగర్, పాత బస్టాండ్ సెంటర్ విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండపాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం భక్తి విభావరి కార్యక్రమాలు, కోలాట భజనలు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలల్లో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు

చింతలపాలెం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



గత కొన్నిరోజుల క్రితం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను మంగళవారం హుజూర్‌నగర్ ఏడిఏ రమావత్ రవి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. మండలవ్యాప్తంగా నష్టపోయిన పంట వివరాలను నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు. పంట నష్టాన్ని క్షుణ్ణంగా అంచనా వేయాలని అదికారులకు సూచించారు. ఈ కార్య క్రమంలో ఏవో శశాంక్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన

చింతలపాలెం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



మండల పరిధిలోని బుగ్గమాదవరం ఘాట్‌ను మంగళవారం తహసిల్దార్ సురేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల ప్రజలు నిమజ్జనం సమయంలో అధికారులకు సహకరించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొనా న్నరు. గణేష్ నిమజ ్జనం వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో భూపాల్‌రెడ్డి, ఎస్ఐ సైదిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాడుదాం

చింతలపాలెం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాడాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లా డుతూ ఐలమ్మ పేదల కోసం, కష్టజీవుల కోసం, భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలకు వ్యతిరేకంగా బందగీ అడుగుజాడల్లో వీరోచితమైన పోరాటం నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ అనా న్నరు. దొర గడీలను బద్ధలు కొట్టి తన పంట పొలాలను కాపాడుకొని ప్రజల విముక్తి కోసం వీరోచితమైన పోరాటం చేశారని, ఆమె పోరాటంతో తెలంగాణ ప్రాంతంలో పేదలకు 10 లక్షల ఎకరాలు భూపంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు బంజరాయి, డిపారెస్ట్, పోరంబోకు ప్రభుత్వ భూములు పేదలకు ప్రభుత్వం పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడంలో అగ్రభాగాన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### ఎంఈవో నకిరేకంటి రవి

పెన్‌పహాడ్,10సెప్టెంబర్,ప్రభాతవార్త:



దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో ,ప్రధానోపాధ్యాయులు నకిరేకంటి రవి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వవిద్యార్థి, మండలంలోని చీదెళ్ల గ్రామానికి చెందిన దేశగాని శ్రీనివాస్ 30 మంది విద్యార్థులకు 15వేల విలువ చేసే ఏకరూప క్రీడా దుస్తులను అందించగా, వాటిని విద్యార్థులకు అందించి మాట్లాడారు. పూర్వ విద్యార్థి శ్రీనివాస్ విద్యార్థులకు సహకరించడం అభినందనీయం అన్నారు.ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ విద్యార్థులకు సహకరించాలని ,ఈ సహకారంతో విద్యార్థులు క్రీడల్లో ఉన్నతంగా ఎదగాలని తెలిపారు. అనంతరం దాత దేశగాని శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణప్రసాద్,పడి రవి కుమార్,ఉపాధ్యాయులు ,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన సదస్సు

పెన్‌పహాడ్,10సెప్టెంబర్,ప్రభాతవార్త:



ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంలో సైక్రియాటిస్ట్ డా.స్రవంతి పాల్గొని మాట్లాడారు. కొంతమంది ఆర్థిక సమస్యలతో,విద్యార్థులు పరీక్షలో తప్పామని, కుటుంబ సమస్యలు ,ప్రేమ విఫలం తదితర అనేక కారణాలతో యువత ,చిన్నపిల్లలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. క్షణిక కాలంలో ఆత్మహత్య నిర్ణయాలు బంగారు భవిష్యత్తును బుగ్గిపాలుచేస్తున్నాయని, సమస్యలు ఎదురైనపుడు మనోధైర్యంతో ఎదుర్కోవాలని అఆన్నారు.ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడటం సబబు కాదని ,సమస్యలు వచ్చినప్పుడు స్నేహితులు,కుటుంబ సభ్యులకు ,ఆప్తులకు తెలపాలని,దీంతో మానసిక ఒత్తిడినుండి బయటపడవచ్చని సైక్రియాటిస్ట్ డా.స్రవంతి తెలిపారు. ఎవరైనా ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే స్థానిక పోలీసులకు,వైద్య సిబ్బందికి తెలియజేయాలని ,వారికి కౌన్సిలింగ్ ఇప్పించడం జరుగుతుందన్నారు.డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో 2030 నాటికి వాటిని మూడోవంతుకు తగ్గించాలన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనమేరకు ప్రభుత్వాలు నిపుణుల సహకారంతో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.సైక్రియాటిస్టులు,పోలీసులు,ప్రజలు సమిష్టిగా ఆత్మహత్యల నివారణకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ ఎన్.శశిరేఖ,సైపర్వైజర్ జానకమ్మ,ఎంఎల్‌హెచ్ పిలు పూజ,ప్రియాంక, ఝాన్సీ,స్టాఫ్‌నర్స్ సుజాత, ఏఎన్ఎంలు ఇందిరా, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## బంకులో కల్తీ పెట్రోల్

చింతలపాలెం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువుకు వెళ్లు దారిలో హెచ్‌పి పెట్రోల్ బంక్‌లో మంగళవారం కల్తీ పెట్రోల్ విక్రయం కలకలం రేపింది. దీంతో పెట్రోల్ బంక్ వద్ద వాహన దారులు ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే .. బంక్‌లో వాహనదారులు వాటర్ బాటిళ్లలో పెట్రోల్ కొట్టించుకోగా పెట్రోల్‌లో నీళ్లు కలిసాయి. పెట్రోల్ బంక్ యాజమాన్యంను, పెట్రోల్ కొడుతున్న వర్కర్లను నిలదీయగా బంక్ బంద్ చేసి పరారయా ్యరు. పెట్రోల్ పోయించుకున్న వాహనదారుల ఇక్కట్లు అగమ్యగోచరంగా తయారైంది. అధికారులు చర్యలు తీసుకోవాలని, కల్తీ పెట్రోల్‌తో తమ వాహనాలు పాడువుతున్నాయని, బంక్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వాహన దారులు డిమాండ్ చేస్తున్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాల్లో వైభవంగా లక్ష్మి గణపతి హోమం

### - ఈనెల 14న మహా అన్నదానం

నేరేడుచర్ల సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

గణపతి నవరాత్రి ఉత్సవాలో భాగంగా నేరేడుచర్లలోని ఎస్.ఆర్.కె అపార్ట్‌మెంట్‌లో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో 4వ రోజు మంగళవారం వైభవంగా భక్తి శ్రద్ధలతో లక్ష్మి గణపతి హోమంను నిర్వహించారు. మిర్యాలగూడ ఆర్యసమాజం నిర్వాహకులు గుంటూరు ఈశ్వరమ్మ, గుడిపాటి అనిత, చిల్లంచర్ల అనూరాధ, వెంపటి సునీతల ఆధ్వర్యంలో లక్ష్మి గణపతి హోమం సాంప్రదాయబద్ధంగా అత్యంత భక్తి శ్రద్ధలతో జరిపించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై హోమంలో కూర్చున్నారు. ఈనెల 14న సుమారు 2 వేల మందికి అన్నదానం చేయడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవ, అపార్ట్‌మెంట్ కమిటీ అధ్యక్షులు కొత్త లక్ష్మ ణ్, భువనగిరి అంజయ్య, అరబండి కిరణ్‌కుమార్, కందిబండ హరిప్రసాద్, ఈగా శ్రీనివాసరావు, సుంకర



క్రాంతికుమార్, రోశయ్య, రాసంశెట్టి రాంబాబు, అండికార్ రామోజీ, ఆదినారాయణ, జగిని శ్రీను, కురవెళ్ల రవి, అల్లు నాగభూషణం, ఏచూరి శేఖర్, మధు, శ్రీరామ్ సత్యనారాయణ, చిత్తనూరు రామకృష్ణ, అరబండివెంకటేశ్వరరావు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నేరేడుచర్ల సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎస్.రాజ్యలక్ష్మి అన్నారు. ఆమె మంగళవారం నేరేడుచర్లలోని అంగన్వాడి 4వ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా సరఫరా చేసే పోషక విలువలతో కూడిన ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భవతులు, బాలింతలకు ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులకు పోషక విలువలు కలిగిన ఆహారం, చిరు ధాన్యాల ప్రాముఖ్యత, అంగన్వాడీల్లో పిల్లలకు నేర్పించే ప్రీస్కూల్ కార్యక్రమాలు, కథలు, పాటలు గురించి తల్లిదం డ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జయమ్మ, గర్భవతులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి

నేరేడుచర్ల సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

భూమి కోసం భుక్తి కోసం, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని నేరేడుచర్లలో రజక సంఘం, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో వేరు వేరుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగానివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాల ధనుంజయనాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు కొదమగుండ్ల నగేష్, రజక సంఘం నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, పట్టణ ప్రధాన కార్యదర్శి కొమ్మరాజు వెంకట్, నేరేడుచర్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, నాయకులు రాపోలు నవీన్, కుంకు తిరపతయ్య, ఆకారపు వెంకటేశ్వర్లు, యల్లబోయిన సింహాద్రి, పిల్లుట్ల వెంకన్న, రెడ్డిపల్లి భిక్షం, జిలకర రామస్వామి, కత్తి శ్రీనివాసరెడ్డి, కరి



సతీష్‌రెడ్డి, తకె ళ్ల నాగార్జున, బాలరాజు, గుడుగుంట్ల వెంకన్న, బోనగిరి నాగమణి, ఎర్ర సైదులు, పివోడబ్ల్యు అధ్యక్షురాలు చందబోయిన లక్ష్మి, ప్రధాన కార్యదర్శి పావని, ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, నియోజకవర్గ నాయకురాలు సంధ్య, సత్తెమ్మ, మండల, టౌన్ పివోడబ్ల్యు అధ్యక్షురాలు మరియమ్మ, మల్లేశ్వరి, నాగేంద్ర, దుర్గమ్మ, ఫాతిమా, రమణ, శ్యామల, పయ్యావుల సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

స్థానిక వాసవి భవన్‌లో మంగళవారం గణపతి నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా హనుమా చాలీసా పారాయణములు, గణపతి స్వామివారికి, శ్రీవాసవి మాత అమ్మవారికి అభిషేకములు, సహస్రనామ అర్చనలు, హారతులు, విశేష పూజలు కటకం కేశవరావు దంపతులు పీటలపై ఆశీనులై జరిపించారు. స్థానిక శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో అభిషేకములు, హారతులు, అన్న ప్రసాద వితరణ పలు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మై హోం శ్రీనగర్ కాలనీలో గణపతి స్వామి వారికి హోమములు, పంచామృత అభిషేకములు, విశేష అర్చనలు, పూజలు, హారతులు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనక ృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్ చక్రవర్తుల వర ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వచ్చే ఏడాదిలోగా చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు

## -కళాకారులకు డబ్బులు పంపిణీ చేసిన ఊట్కూరు అశోక్ గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:

భూమికోసం భుక్తికోసం వెట్టి చాకిరి విముక్తికోసం నిజాంకి వ్యతిరేకంగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రాష్ట్ర రజక సంఘం కన్వీనర్ సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో రాజాపేట మండల కేంద్రంలో జాతిపిత మహాత్మ గాంధీ చౌరస్తా వద్ద చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల మండల నాయకులు, కుల సంఘాల నాయకులు, రజక సంఘం నాయకులు పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ మండల డప్పు కళాకారులకు డప్పుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కొండ యాదగిరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాడిశెట్టి సత్యనారాయణ, నమిల కేదారి, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఐరేని నవీన్ కుమార్, దాచేపల్లి శ్రీనివాస్, రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. కళాకారులకు డబ్బులు పంపిణీ చేసిన ఊట్కూరు అశోక్ గౌడును పలువురు అభినందించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నారికేళ సమర్పణ చేశారు. పూలమాలలు వేసి పలువురు నివాళులు అర్పించారు. చాకలి ఐలమ్మ ఆశయ సాధనలో అందరూ పాలుపంచుకోవాలని ప్రతిజ్ఞ చేసి నినాదాలు చేశారు.



## బీజేపీలో సభ్యులమై వికసిత భారతన్ని నిర్మిద్దాం

### -ఈనెల 13న జరిగే సభ్యత నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



జిల్లా పరిధిలోని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్‌ల సమావేశం మంగళవారం జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో వివిధ మోర్చాల సభ్యత్వ ప్రముఖులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ.. ఈనెల 13న వలిగొండ మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు ప్రారంభించనున్నట్లు తెలిపారు. భారతీయ జనతా పార్టీలో సభ్యులమై వికసిత భారతాన్ని నిర్మిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా సభ్యత్వ ప్రముఖులు రాచకొండ కృష్ణ, వివిధ మోర్చాల సహ ప్రముఖులు విజయభాస్కర్ రెడ్డి, జిల్లా సభ్యత్వ కమిటీ సభ్యులు రంగారెడ్డి, కాటూరి అచ్చయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్టం కపిల్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు కిసాన్ నాయక్, మహిళా మోర్చా అధ్యక్షులు మాధురి, కిసాన్ మోర్చా నాయకులు రాజేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్, వట్కూరి అశోక్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సేఫ్టీ మోకుపై రాజాపేటలో గీత కార్మికులకు శిక్షణ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ వారి ఆధ్వర్యంలో సేఫ్టీ మోకులతో గీత కార్మికులకు తాటి చెట్టు ఎక్కే విధా నంపై మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంబ ర్‌ధిత కంపెనీ, ఎక్సైజ్ శాఖ వారు సొసైటీ చైర్మన్లు కేజీ కెఎస్ జిల్లా రాష్ట్ర మండల నాయకులు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



# ఐలమ్మ స్ఫూర్తితో రాజ్యాధికారానికి బాటలు వేస్తాం

## -బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్

రాజాపేట ప్రభాతవార్త:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం రాజాపేట మండల పరిధిలోని పారుపల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ చూపిన తెగువ తెలంగాణ సమాజానికి స్ఫూర్తి దాయకమన్నారు. ఆమె పోరాట పటిమను ఆదర్శంగా తీసుకొని బహుజన సమాజం రాజ్యాధికారానికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఐలమ్మ పేరుతో హైదరాబాద్ కేంద్రంగా స్మారక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నేతలు తాదూరి రవి, రాచమల్ల భాస్కర్, రజక సంఘం మండల కార్యదర్శి రాచమల్ల భాస్కర్, రాచమల్ల అంజయ్య, రాచమల్ల పరశురాములు, రాచమల్ల వెంకటేష్, అఖిలపక్ష నాయకులు మోత్కుపల్లి నవీన్ కుమార్, జూకంటి జానకి రాములు, బర్మ శ్రీశైలం, బుడిగె కరుణాకర్, కదారు కృష్ణ, పుప్పాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

